నమ్మకం

నమ్మి మోసపోవటం
మీ అమాయకత్వం కాదు
నమ్మిన వాళ్ళని మోసం చెయ్యటం
వాడి దిగజారుడుతనం
వాడెన్ని మెట్లు దిగితే
మీరంత ఎత్తు ఎదిగినట్టే


TGTEL/25/A1132

మానవాళికి

# జనంవార్త

ప్రతి అక్షరం.. జనం కోసం..





'జనంవార్త'
మీ వ్యాపార, ఉద్యోగ,
రాజకీయ, వివాహ,
జన్మదిన తదితర ప్రకటనల
కోసం సంప్రదించండి...
సెల్ : 8522 055 889



మేడ్చల్ | సంపుటి : 1 | సంచిక : 352 | శనివారం , జూన్ 20, 2026 | పేజీలు - 8 | వెల: 2 /- | ఎడిటర్ : దూసరి రవీందర్ గౌడ్


# పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

## - నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు







తెలంగాణలో విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

విద్యార్థులకు యంగ్ ఇండియా స్కూల్ కిట్స్ అందచేత

విద్యామంత్రిగా తానే నిరంతర పర్యవేక్షణ

ఎల్బీ స్టేడియం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూన్ 19 :** దేశ బవిష్యత్ పాఠశాలల్లోనే ఉందని గ్రహించి, అందుకు అనుగుణంగా తెలంగాణ విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నామని అన్నారు. పేదలు ఆత్మన్యూన తకు లోనుకకాకుండా వారి పిల్లలకు కూడా ప్రైవేట్ తరహా విద్యను అందిస్తున్నామని అన్నారు. అందుకోసం విద్యార్థులు ఆత్మగౌరవంతో పాఠశాలకు వెళ్లేందుకు ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. అందుకోసం విద్యాశాఖను తానే స్వయంగా నిర్వహిస్తున్నానని మిగతా2లో...

# హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం

- మణికొండ మల్కం చెరువు సమీపంలో కొత్త ఆఫీస్
- జెండా ఎగురేసి ప్రారంభించిన జనసేనాని పవన్ కళ్యాణ్



**హైదరాబాద్,జూన్ 19 :** హైదరా బాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం అయ్యింది. పార్టీ అధినేత, ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కార్యాల యాన్ని ప్రారంభించారు. హైదరాబా ద్‌లోని మణికొండ మల్కం చెరువు సమీపంలో నూ తనంగా నిర్మించిన జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాల యం శుక్రవారం ప్రత్యేక పూజా మిగతా2లో...

# 20 ప్రాంతాల్లో ఆధునిక ధాన్య సైలోలు

- ధాన్యం నిల్వ వ్యవస్థ ఆధునీకరణకు చర్యలు
- ప్రస్తుత కొనుగోలు వ్యవస్థ కొనసాగుతుంది
- ఎస్‌హెచ్‌జీలు, పీఏసీఎస్‌ల పాత్ర యథాతథం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,జూన్ 19 :** రాష్ట్రంలో ధాన్యం నిల్వ వ్యవస్థను మరింత శాస్త్రీయంగా, ఆధునికంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రధాన వరి ఉత్పత్తి జిల్లాల్లో 20 ప్రాంతాల్లో అత్యాధునిక సైలోల ఏర్పాటుపై ప్రభుత్వం పరిశీలన చేస్తున్నట్లు వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో శుక్రవారం ధాన్య నిల్వ, రవాణా రంగానికి చెందిన ప్రముఖ సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో వరి ఉత్పత్తి, ధాన్యం కొనుగోళ్లు ప్రతి ఏడాది పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిల్వ సామర్థ్యాలను కూడా పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. అందులో మిగతా2లో...

# సింగరేణి సమస్యలు పరిష్కరించాలి

నాణ్యమైన యంత్రాలను సమకూర్చాలి

బాయిబాట కార్యక్రమానికి శ్రీధర్ బాబు ఆటంకాలు

టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు



2లో

# భూవివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

- రాష్ట్రంలో దశల వారీగా భూముల రీసర్వే
- వచ్చేనెల నుంచి తొలిదశలో 2240 గ్రామాల్లో ప్రారంభం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,జూన్ 19 :** భూ సమస్యలు, భూవివాదాలు లేని తెలంగాణను నిర్మించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో భూ సర్వే నిర్వహించాలని కీలక నిర్ణ యం తీసుకుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భూముల రీసర్వే కార్యక్రమాన్ని వచ్చే నెల నుంచి దశల వారీగా ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. శుక్రవారం నాడు రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలుండగా తొలి దశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాల నుంచి 70 గ్రామాల చొప్పున మొత్తం 2240 మిగతా2లో...

# మైనర్ల డ్రైవింగ్‌ను క్షమించేది లేదు

స్కూల్ పిల్ల భద్రతపై యాజమాన్యాలదే బాధ్యత

స్కూల్ యాజమాన్యాలతో భేటీఓ సిపి సజ్జన్నార్



**హైదరాబాద్,జూన్ 19 :** మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు క్షమించమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'స్కూల్ పిల్లల భద్రత'పై స్కూల్ యాజమాన్యాలు, సంబంధిత శాఖలతో ట్రాఫిక్ పోలీసులు సమావేశం మిగతా2లో...



# కేంద్రం నిర్ణయం మేరకే కొంటే మీరెందుకు ?

- కాంగ్రెస్‌ది రైతు వ్యతిరేక విశ్వాస ఘాతక ప్రభుత్వం
- రాహుల్ జన్మదినం రోజే రైతు డిక్లరేషన్‌కు చెల్లుచీటీ
- రైతులపై విషం కక్కిన సిఎం రేవంత్ రెడ్డి
- రెండు బస్తాల యూరియాతో మిర్చి రైతులు ఏం కాను
- మీడియా సమావేశంలో ప్రభుత్వంపై హరీష్ విమర్శలు

**సిద్దిపేట,జూన్ 19 :** కేంద్రం కనీస మద్దతు ధర నిర్ణయించిన పంటలను మాత్రమే కొంటామంటే ఇక మీరెందుకని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు. పేపర్ లెస్ కేబినెట్ అన్నారని.. కానీ మీది విశ్వాసం లేని కేబినెట్ అని అభివర్ణించారు. మీది విశ్వాఘాతుక ప్రభుత్వ మని రేవంత్ రెడ్డి సర్కారుపై నిప్పులు చెరిగారు. పంట కొనుగోలుపై కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసి ందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష మిగతా2లో...

# ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

- మాఫియా నాయకుడిగా రేవంత్ వ్యవహార శైలి
- కెసిఆర్‌ను తిట్టడమే పనిగా పాలన సాగిస్తున్నారు
- మల్కాజిగిరి కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,జూన్ 19 :** రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పి, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది రోజుల్లోనే ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, ప్రభుత్వాన్ని ఒక మాఫియాతో పోల్చారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని మిగతా2లో...

మానవాళికి
TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. నగరంలోని ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీని గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి సీఎం ప్రారంభించారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు 22 వస్తువులతో కిట్లు అందించారు. వసతి గృహ విద్యార్థులకు 10, పాఠశాల విద్యార్థులకు 7 వస్తువులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ భాషా ప్రయుక్తరాష్ట్రంగానో, పాలనా సౌలభ్యం కోసమో ఏర్పడింది కాదని ఈసందర్భంగా అన్నారు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, విద్యార్థుల ఆత్మబలిదానాలతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైంది. తెలంగాణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, ఉపాధి కోసం ఎంతోమంది త్యాగాలు చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉంది.. వాటిని పునరుద్ధరించాలన్నదే తన సంకల్పమని అన్నారు. విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారు. గత పాలకుల అరాచకంతో రాష్ట్రానికి వందేళ్ల నష్టం జరిగింది. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపొందించి ప్రక్షాళన చేపట్టాం అని వివరించారు. విధ్వంసమైన విద్యాశాఖను వికాసం వైపు నడిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం బడ్జెట్‌లో 8.5 శాతం నిధులు కేటాయించాం. వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం రూ.26,600 కోట్లు ఖర్చు చేస్తున్నాం. వీటిని భావితరాల భవిష్యత్తును నిర్ణయించే పెట్టుబడులుగా భావిస్తున్నాం. ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇలా బోర్డు పెట్టే పరిస్థితి వస్తుందని ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. ఉద్యోగులకు జీతాల మాదిరిగానే ప్రతినెలా ఒకటో తేదీన విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో హాస్టల్ విద్యార్థులకు ఈ ఛార్జీలు పెంచలేదని, తాము అధికారంలోకి వచ్చాక పెంచామని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్‌తో పాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనసేన జెండాను ఆవిష్కరించి కార్యాలయంలోకి అడుగుపెట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి నమస్కరించి, రాష్ట్ర నాయకులతో ముచ్చటించారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఉఊఓఅ) ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలోకి దిగుతుందని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఒంటరిగానైనా సరే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తామని, క్షేత్రస్థాయిలో పార్టీకి బలం పెంచేందుకు త్వరలోనే తానే స్వయంగా తెలంగాణవ్యాప్తంగా పర్యటిస్తానని ఆయన ప్రకటించారు. ఈ క్రమంలోనే గ్రేటర్ ఎన్నికలను ఒక సవాల్‌గా తీసుకుని క్యాడర్‌ను సమాయత్తం చేసేందుకు ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా మారిన జనసేన పార్టీ.. తెలంగాణపై తన రాజకీయ దృష్టిని కేంద్రీకరించింది. రాష్ట్రంలో పార్టీ విస్తరణ, సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా సరికొత్త వ్యూహాలతో దూకుడు పెంచింది. హైదరాబాద్‌లో ఇప్పటికే జనసేన పార్టీకి కార్యాలయం ఉన్నప్పటికీ.. తెలంగాణలో పార్టీ ఉనికిని మరింత బలంగా చాటేందుకు ఈ కొత్త ఆఫీస్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రంలో పార్టీ చేరికలను ప్రోత్సహించేందుకు వీలుగా త్వరలోనే ఒక ప్రత్యేక 'జాయినింగ్స్ కమిటీ'ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యాలయం కేంద్రంగానే తెలంగాణలో సంస్థాగత నిర్మాణం, కమిటీల ఏర్పాటు, ఇతర రాజకీయ వ్యూహాలపై జనసేన నాయకత్వం దృష్టి సారించనుంది. ఇటీవలి కాలంలో పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టడం, ఢిల్లీ వేదికగా జరిగిన 'సేన ప్రస్థానం' కార్యక్రమంలో తెలంగాణ రాజకీయాల గురించి ప్రస్తావించడం, అలాగే హనుమకొండలో తన అభిమాని నిరంజన్‌ను కలవడం వంటి వరుస పరిణామాలు జనసైనికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన విజయ ఉత్సాహంతో తెలంగాణలోనూ జనసేనను ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టాలని పవన్ భావిస్తున్నారు. ఈ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంతో తెలంగాణ రాజకీయాల్లో జనసేన తన తదుపరి పొలిటికల్ రోడ్ మ్యాప్‌ను ఎలా సిద్ధం చేసుకోబోతోందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# 20 ప్రాంతాల్లో ఆధునిక ధాన్య సైలోలు

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సైలోల ఏర్పాటును ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ప్రారంభ దశలో 50 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో సైలోల నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసే అవకాశాలను అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. సైలోలు ప్రస్తుతం అమలులో ఉన్న ధాన్యం కొనుగోలు, నిల్వ వ్యవస్థలకు ప్రత్యామ్నాయం కాదని, వాటికి అనుబంధంగా పనిచేసే ఆధునిక మౌలిక వసతులుగా ఉపయోగ పడతాయని స్పష్టం చేశారు.'తెలంగాణలో రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లలో స్వయం సహాయక సంఘాలు, ఐకేపీ కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. భవిష్యత్తులో కూడా వారి పాత్ర కొనసాగుతుంది. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రస్తుత కొనుగోలు వ్యవస్థను కొనసాగిస్తూనే ఆధునిక సాంకేతికతను అనుసంధానం చేస్తాం' అని మంత్రి తెలిపారు. పంట కోతల అనంతరం నిల్వ నష్టాలను తగ్గించడం, ధాన్యం నాణ్యతను పరిరక్షించడం, రవాణా వ్యవస్థను వేగవంతం చేయడం, సరఫరా గొలుసును మరింత సమర్థవంతంగా మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు. సమావేశంలో పాల్గొన్న సాంకేతిక నిపుణులు ఆధునిక సైలోల ద్వారా ధాన్యం స్వీకరణ నుంచి నిల్వ, రవాణా వరకు మొత్తం ప్రక్రియను ఆటోమేటెడ్ పద్ధతిలో నిర్వహించవచ్చని వివరించారు. డిజిటల్ నాణ్యత పరీక్షలు, యాంత్రిక అన్‌లోడింగ్, సెన్సార్ ఆధారిత పర్యవేక్షణ, శాస్త్రీయ నిల్వ విధానాల ద్వారా ధాన్య నాణ్యతను దీర్ఘకాలం కాపాడవచ్చని తెలిపారు. ÷-రస్తుతం కొనుగోలు కేంద్రాలు, నిల్వ కేంద్రాల వద్ద ఎదురవుతున్న కార్మికుల కొరత, రవాణా ఆలస్యం వంటి సమస్యలకు కూడా ఈ వ్యవస్థ సమర్థవంతమైన పరిష్కారం చూపగలదని మంత్రి అభిప్రాయపడ్డారు. ల్గ÷ల్వే అనుసంధానంతో కూడిన ఆధునిక లాజిస్టిక్స్ వ్యవస్థ ద్వారా ధాన్యాన్ని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు, దేశవ్యాప్తంగా వినియోగ కేంద్రాలకు వేగంగా తరలించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రధాన వరి ఉత్పత్తి జిల్లాల్లో సైలోల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలు, నిల్వ సామర్థ్యాలు, పెట్టుబడి వ్యయం, అమలు విధానాలపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని మంత్రి సంబంధిత సంస్థలను ఆదేశించారు.'ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా, పంపిణీ వ్యవస్థలను మరింత బలోపేతం చేసి రైతులకు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యంగా సాంకేతికతను వినియోగిస్తూ వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# భూవివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాలను ఎంపిక చేసి రీసర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని.. అది అతని జీవనాధారమని ప్రతి అంగుళం భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్, ప్రతి రైతుకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణను భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఈ రీ-సర్వే కార్యక్రమం చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో 1936 నాటి నిజాం కాలం సర్వే రికార్డులే ప్రధాన ఆధారంగా ఉన్నాయని, కాలక్రమేణా భూముల విభజనలు, ఉపసంఖ్యలు పెరగడం, పట్టణీకరణ విస్తరించడం, పరిపాలనా సరిహద్దులు మారడం వల్ల అనేక ప్రాంతాల్లో భూముల అసలు హద్దులపై స్పష్టత లేకుండా పోయిందన్నారు. ఈ పరిస్థితులకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం సమగ్ర రీ-సర్వే చేపడుతోందని తెలిపారు. భూ వివాదాల పరిష్కారంలో భాగంగా రాష్ట్రంలో నిజాం కాలం నుంచి నక్షాలు లేని 378 గ్రామాలను గుర్తించామని, వాటిలో ఇప్పటికే 5 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేసి భూదార్ నంబర్లు కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన 373 గ్రామాల్లో కూడా రోవర్స్ వంటి ఆధునిక సాంకేతికతతో సర్వే పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు పూర్తిగా స్వస్తి చెబుతున్నామని మంత్రి తెలిపారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్, క్యూజీఐఎస్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ శాస్త్రీయ పద్ధతిలో భూముల సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే 411 రోవర్స్ కొనుగోలు చేయగా, త్వరలో మరో 400 రోవర్స్ కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. భూముల రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూకమతానికి ఖచ్చితమైన హద్దులను నిర్ణయించి, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు. ఆధార్ తరహాలో ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపుగా భూదార్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. డీజీపీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని క్యూజీఐఎస్ సాఫ్ట్‌వేర్‌లో నిక్షిప్తం చేసి భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు.తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వే నంబర్లు ఉండగా, ప్రస్తుతం అవి 2 కోట్ల 29 లక్షలకు పెరిగాయని రాష్ట్రంలోని అన్ని సర్వే నంబర్లకు దశలవారీగా భూదార్ నంబర్లు కేటాయించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించిందన్నారు. రీ-సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన మానవ వనరులను ప్రభుత్వం సమకూర్చిందని, 5,520 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి లైసెన్సులు జారీ చేశామని, భూవిస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6 మంది సర్వేయర్లను నియమించామని చెప్పారు. రాష్ట్రంలోని రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. భూముల రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి కమతానికి ఖచ్చితమైన సరిహద్దులు, ప్రత్యేక పటాలు సిద్ధమవుతాయని, తద్వారా భూ యాజమాన్యంపై ఎలాంటి వివాదాలకు తావు ఉండదన్నారు. భూ భారతి చట్టం ద్వారా సాగు భూముల రిజిస్ట్రేషన్లకు సర్వే పటం తప్పనిసరి చేసిన నేపథ్యంలో రీ-సర్వే ద్వారా భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ప్రక్రియలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా మారనున్నాయని తెలిపారు.

# ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

రోజులవుతున్నా ఇచ్చిన గ్యారంటీల ఊసే లేదు. దీనిపై ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే అడ్డమైన తిట్లు తిడుతున్నారు. వంద రోజుల్లో పిల్లలు పుడతారా అంటూ వింత మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను తిట్టుకుంటూ తిరిగితే చాలు, పాలన చేయనక్కర్లేదు అనే చందాన సీఎం వ్యవహార శైలి ఉందని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన పనులకు రిబ్బన్లు కట్ చేయడానికి సీఎం తన జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి శూన్యమైందని, కేవలం అప్పులే పెరిగిపోయాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ కొద్ది కాలంలోనే ప్రభుత్వం దాదాపు 4 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదు గాని, 'హైడ్రా' పేరుతో ఉన్న ఇళ్లను మాత్రం నిర్దాక్షయంగా కూల్చుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులను 'దండుపాళ్యం ముఠా'తో పోల్చిన ఆయన, ఈ ప్రభుత్వాన్ని ఒక మాఫియా నడుపుతోందని, ఆ మాఫియాలో రేవంత్ రెడ్డి ఒక పిల్ల నాయకుడు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి మరీ దారుణంగా తయారైందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం దగ్గర గోనెసంచులు కూడా లేవని, ఆ సంచులన్నీ ఢిల్లీకి పోతున్నాయని విమర్శించారు. రైతులకు ఇవ్వాల్సిన 'రైతుబంధు' డబ్బు బంద్ అయిపోయిందని, ఆ పైసలన్నీ రాహుల్ గాంధీ ఖాతాలో 'టింగ్ టింగ్' అని పడుతున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, రైతులు ధాన్యం కుప్పలపైనే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మంచి, చెడు ఏంటో పూర్తిగా అర్థమైందన్న కేటీఆర్, కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలంతా కథానాయకులు కావాలని పిలుపునిచ్చారు. మల్కాజ్‌గిరి ప్రజలు , బిఆర్ఎస్ కార్యకర్తలు ఎటువంటి రౌడీలు, గుండాలకు భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పరంగా నిలబడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సింగరేణి సమస్యలు పరిష్కరించాలి

**పెద్దపల్లి,జూన్ 19 :**బాయి బాట' కార్యక్రమం చేపడితే రాజకీయంగా తమను అడ్డుకోవాలని మంత్రి శ్రీధర్‌బాబు పోలీసులను ఏర్పాటు చేశారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. ఎంత అడ్డుకుంటే అంత బలంగా ముందుకు సాగుతామన్నారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టును కవిత సందర్శించారు. కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో ఉద్యోగులకు సౌకర్యాలు, సరైన యంత్రాలు, పనిముట్లు ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో క్వాలిటీ యంత్రాలు లేవు.. వారి భద్రతను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు, స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని ఎండగడుతూ ఆమె వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావుపై ఆమె చేసిన వ్యాఖ్యలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. సింగరేణి కార్మికుల క్షేమమే తమకు ముఖ్యమని స్పష్టం చేసిన కవిత.. ప్రస్తుతం సింగరేణిలో కార్మికులకు కనీస నాణ్యత కలిగిన యంత్రాలు అందుబాటులో లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసే బొగ్గు గని కార్మికుల భద్రతను ప్రస్తుత ప్రభుత్వం గాలికొదిలేసిం దని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావే కాపాడుతున్నారు సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. తాము సింగరేణి ప్రాంతాల్లో పర్యటిస్తుంటే మంత్రి శ్రీధర్ బాబు కావాలనే తమ పర్యటనలను అడ్డుకుం టున్నారని ఆరోపించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా అడ్డుకుంటూ, ఈ వ్యవహారం ద్వారా శ్రీధర్ బాబు రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారని విమర్శించారు.

# కేంద్రం నిర్ణయం మేరకే కొంటే మీరెందుకు ?

(మొదటి పేజీ తరువాయి)

నేత రాహుల్ గాంధీ జన్మదినం నాడు రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషం కక్కారని మండిపడ్డారు. శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరంగల్‌లో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని గుర్తు చేశారు. ఆయన జన్మదినం రోజే ఆ డిక్లరేషన్‌ను తెలంగాణ సీఎం బొందపెట్టారని హరీశ్ రావు విమర్శించారు. ధాన్యం ఏదైనా కనీస మద్దతు ధరతోపాటు బోనస్ కూడా ఇస్తామని నాడు రాహుల్ గాంధీ వరంగల్ వేదికగా ప్రకటించారని గుర్తు చేశారు. కానీ అందుకు భిన్నంగా కేంద్రం చెప్పిందే కొంటాం.. ఎంత కొనమంటే అంతే కొంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెలిపారు. తన బాధ్యత నుంచి తప్పించుకుంటుందంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం కొన్నా కొనకపోయినా.. అన్ని పంటలు కొన్నది కేసీఆర్ ప్రభుత్వమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తన నిర్ణయం మార్చుకోవాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. కేంద్రం ఎంఎస్‌పి ప్రకటిస్తుంది తప్ప మక్కలూ, జొన్నలు కొనదా? అని అసహనం వ్యక్తం చేశారు. పప్పు దినుసులు, వేరుశనగ 25 శాతం మాత్రమే కేంద్రం కొనుగోలు చేస్తుందన్నారు. అంటే మిగతా పంటను రైతులు బయట అమ్ముకోవాలా? అని ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. దళారుల దయాదక్షిణ్యంపై రైతులు ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొందని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేంద్రం కొంటుందని.. మిగతా పంటను రైతులు ఏం చేయాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలంటున్న రైతులకు ప్రభుత్వం భరోసా ఇస్తుందా అని అడిగారు. తడి గుడ్డతో రైతుల గొంతును రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోస్తుందన్నారు. రైతులు జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయన్నారు. ఎకరాకు రెండు బస్తాల యూరియా మాత్రమే.. అదీ నెలకు ఒకటి చొప్పున ఇస్తారట అంటూ ఆయన ఆందోళన చెందారు. రైతులంటే మీకు ఎందుకు ఇంత చిన్నచూపు అని మంత్రులను ఆయన ప్రశ్నించారు. యూరియా ఇచ్చే తెలివి కూడా లేదా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. మిర్చి రైతులు ఎకరాకు ఐదారు యూరియా బస్తాలు వాడుతారని.. మరి మీరు రెండే ఇస్తే మిగతాది ఎట్లా అని ప్రశ్నించారు. కేంద్రం 30 శాతం యూరియా ధరలు పెంచిందని వివరించారు. రెండు బస్తాల ఆలోచన విరమించుకోవాలని ప్రభుత్వానికి ఆయన హితవు పలికారు. 45 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయిల రైతు బంధు ఇస్తామన్నారని.. 90 రోజులు అయ్యిందని.. ఇప్పటికీ రైతుల ఖాతాల్లో నగదు మొత్తం పడలేదని విమర్శించారు. ఎకరాకు రూ.15 వేలు అన్నారని చెప్పారు. 2024-25 వానాకాలం పంటకు ఒక్క రూపాయి ఇవ్వలేదని.. పూర్తిగా ఎగ్గొట్టారని తెలిపారు.ల్గ÷తుబంధు కింద కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం 5 పంటలకు రైతులకు రూ.29,358 కోట్లు బకాయి పడ్డిందని అన్నారు. రైతు బీమా ఆగలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చెప్పారని గుర్తు చేశారు. మరి ఈ ఏడాది జనవరి నుంచి నేటి వరకు రైతు బీమా ఆగిందా? లేదా చెప్పాలని మంత్రులను ఆయన బల్ల గుద్ది ప్రశ్నించారు. దీనిపై చర్చకు ఏ ఊరుకైనా పోదాం వస్తారా అని మంత్రులకు ఆయన సవాల్ విసిరారు.మొత్తం రాష్ట్రంలో 7,600 మందికి బీమా రాలేదని గణాంకాలతో సహా హరీశ్‌రావు వివరించారు. ఎందుకు భీమా రావడం లేదంటే.. ప్రభుత్వం ప్రీమియం కట్టలేదన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం మీరు కేబినెట్‌లో చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అన్ని పంటలు యథావిధిగా కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి స్పష్టం చేశారు. తప్పుడు నిర్ణయం తీసుకున్నందుకు రైతులకు క్షమాపణ చెప్పాలని రేవంత్ సర్కార్‌ను హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# మైనర్ల డ్రైవింగ్‌ను క్షమించేది లేదు

(మొదటి పేజీ తరువాయి)



నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సిటీ పరిధిలో 3500లకు పైగా స్కూల్స్ ఉన్నాయని, వీటిలో 12 లక్షలకు పైగా విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. సేఫ్ స్కూల్ ఎన్విరాన్మెంట్ క్రియేట్ చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటించడం అన్నది అలవాటుగా మారాలని సూచించారు. విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదని.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యమని సీపీ స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టుబడుతున్నారని తెలిపారు. విద్యార్థులు స్కూల్‌కు ఏ విధంగా వస్తున్నారనే దానిపై స్కూల్ యాజమాన్యం వద్ద పూర్తి రూట్‌మ్యాప్ ఉండాలన్నారు. పిల్లలు పాఠశాలకు వస్తున్నారంటే.. ఏం జరిగినా స్కూల్ యాజమాన్యానిదే బాధ్యత అని తేల్చిచెప్పారు. స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్స్‌పై నిఘా ఉంచాలని సీపీ సూచించారు. ట్రాఫిక్ వాలంటీర్లు, మార్షల్స్‌ను విద్యాసంస్థలు నియమించుకోవాలని అన్నారు. పిల్లలు తెలిసీ తెలియక నేరాల్లో ఇన్వాల్వ్ అవుతున్నారని.. పిల్లలపై టీచర్స్, పేరెంట్స్ పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. స్కూల్ పరిసరాల్లో ఖచ్చితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరమని... అలాంటి వాటిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 45 మంది విద్యార్థులు యాక్సిడెంట్లో చనిపోతున్నారని, యాక్సిడెంట్లు మర్డర్ల కంటే ప్రమాదకరమన్నారు. అందుకే స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సీపీ సజ్జనార్ వెల్లడించారు.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# మెట్రో ఫేజ్-2కు అదనంగా మరో రూ.1,915 కోట్లు ఆలస్యమయ్యే కొద్దీ అంచనా వ్యయం పైపైకి



**హైదరాబాద్:** ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో ప్రజలకు మెట్రో అద్భుతమైన సేవలను అందిస్తోంది. 69 కిలోమీటర్ల మేర 3 కారిడార్లతో మెట్రో ఫేజ్-1ను రూ.22,000 కోట్లతో విస్తరించారు. గతంలో ఇది ప్రైవేట్ సంస్థ కింద ఉండగా, ఇటీవల ఇది ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చింది. ఇక రెండో దశ మెట్రో విస్తరణకు ప్రభుత్వం ఇప్పటికే పలు ప్రతిపాదనలను కేంద్రానికి పంపించింది. కానీ పలు కారణాల వల్ల నిధుల విడుదలపై ఆలస్యం జరుగుతోంది. దీంతో రెండో దశ విస్తరణకు అడుగులు పడట్లేదు. దీనివల్ల మెట్రో రైలు రెండో దశ అంచనా వ్యయం పెరిగిందని అధికారులు ఆందోళన చెందుతున్నారు.162.5 కిలోమీటర్ల కోసం రూ.43,848 కోట్లు : గత ఏడాది అంచనాలతో పోలిస్తే మెట్రో రైలు రెండో దశ అంచనా వ్యయం రూ.1,915 కోట్లు పెరిగింది. ప్రాజెక్టు ఆలస్యం అవుతున్న కొద్దీ ఈ వ్యయం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మెట్రో రైలు రెండో దశ కోసం తొలుత ఐదు కారిడార్లను ప్రతిపాదించారు. రాష్ట్ర ప్రభుత్వం కారిడార్ల వారీగా డీపీఆర్‌లను 2024 నవంబర్ 4న కేంద్రానికి సమర్పించింది. ప్రజల నుంచి వచ్చిన డిమాండ్ల మేరకు ప్రభుత్వం మరో మూడు కారిడార్లను ప్రతిపాదించి, వాటికి సంబంధించిన డీపీఆర్‌లను 2025 జూన్ 21న కేంద్రానికి పంపింది. ఈ ఎనిమిది కారిడార్లలో 162.5 కిలోమీటర్ల కోసం రూ.43,848 కోట్ల అంచనాను సిద్ధం చేశారు. ఇందులో ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో ప్రతిపాదన కూడా ఉంది. దీనిని మినహాయిస్తే, 122.9 కిలోమీటర్ల అంచనా వ్యయం రూ.36,680 కోట్లు.ఒక కిలోమీటరు నిర్మాణ వ్యయం రూ.314 కోట్లు : కేంద్రం సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం డీపీఆర్‌లను సవరించింది. ఫైనాన్షియల్ ఫీజిబిలిటీ లేకపోవడంతో ఫ్యూచర్ సిటీ మెట్రోను రెండో దశ నుంచి మినహాయించారు. కేవలం ఏడు కారిడార్ల డీపీఆర్‌లను మాత్రమే జనవరి 2026 నాటి ధరలతో సవరించి కేంద్రానికి పంపారు. దీని ప్రకారం 122.9 కిలోమీటర్ల అంచనా వ్యయం రూ.38,595 కోట్లకు పెరిగింది. గతంలో పంపిన డీపీఆర్‌ల ప్రకారం, కిలోమీటరుకు నిర్మాణ వ్యయం రూ.298 కోట్ల వరకు ఉండగా, తాజాగా సవరించిన డీపీఆర్‌ల ప్రకారం ఇది రూ.314 కోట్లకు పెరిగింది.ఆలస్యం జరిగితే రూ.350 కోట్లకు పెరిగే అవకాశం : అంచనా వ్యయాల పెరుగుదలపై కేంద్రం వివరణ కోరగా, రాష్ట్ర ప్రభుత్వం అందుకు కారణాలను వివరించింది. ఎలాంటి జాప్యం లేకుండా త్వరగా అనుమతులు ఇవ్వాలని కూడా కోరింది. "మరింత ఆలస్యం జరిగితే, కిలోమీటరుకు నిర్మాణ వ్యయం రూ.350 కోట్లకు పెరిగే అవకాశం ఉంది. దీని ప్రకారం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.40 వేల కోట్లు దాటుతుంది. అంతేకాకుండా, రెండవ దశకు అనుమతులు పొందాలంటే, ప్రభుత్వం ప్రాజెక్టు మొదటి దశపై 100 శాతం యాజమాన్యాన్ని తీసుకోవాలి. ఇది జరగాలంటే ఒప్పందం ప్రకారం ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ త్వరగా రుణం మంజూరు చేయాల్సి ఉంటుంది" అని మెట్రో అధికారులు, అలాగే రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## పంగ హరిబాబుకు శుభాకాంక్షలు



### సాయి సంజీవ నగర్ కాలనీవాసులు

**నాగారం,జూన్ 19 (జనంవార్త)** కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రెటరీగా పంగ హరిబాబు నియమితులయ్యారు. నాగారం డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్, మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రెటరీగా నియమితులైన పంగ హరిబాబును సాయి సంజీవ నగర్ కాలనీ కమిటీ సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పంగ హరిబాబుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు విజయ్, జనరల్ సెక్రెటరీ ధనుంజయ్,ట్రెజరర్ లక్ష్మీప్రసాద్,చందన్, సత్యదేవ్,రఘు, ప్రశాంత్,సందీప్ తిరుమలేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి




**హైదరాబాద్ :** ఇష్టారాజ్యంగా భూ విక్రయాలకు పాల్పడుతూ హైకోర్టు చేతిలో మొట్టికాయలు తింటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు (నమోదు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.రియల్ ఎస్టేట్ బ్రోకర్‌కు ఉన్న విలువలు రేవంత్ రెడ్డికి లేవని, సీఎం వ్యవహారంరియల్ ఎస్టేట్ వ్యాపారులు సిగ్గుపడే విధంగా ఉందని విమర్శించారు. సీఎం అనే పదాన్ని తీసేసి రియల్ ఎస్టేట్ బ్రోకర్ అని మార్చుకోవాలని సూచించారు. ఫ్యూచర్ సిటీ పేరుతో బెదిరించి ప్రయివేటు భూములు లాక్కుంటున్నారని ఆరోపించారు.హిల్ట్ పాలసీ దేశంలో అతి పెద్ద భూ కుంభకోణమని పేర్కొన్నారు. హిల్ట్ పేరుతో 6 లక్షల కోట్ల రూపాయల దందా చేస్తున్నారని పేర్కొన్నారు.హిల్ట్ పాలసీపై ఛార్జ్ షీట్ రిలీజ్ చేస్తామని హెచ్చరించడంపై మండిపడ్డారు. పేద ప్రజలు బంజారాహిల్స్‌లో ఉండవద్దా...? అంటూ ప్రశ్నించారు.ఏసీబీ ఆఫీసు ముందు ఉన్న భూమిని వేలానికి పెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్‌ది ప్రజా పాలన కాదు. ప్రజా దోపిడీ పాలన ని విమర్శించారు. కేంద్రం కోటా ప్రకారమే ధాన్యం కొంటామని చేసిన ప్రకటనసురైతులు రోడ్ల మీదకు రాకముందే ప్రభుత్వం ఇచ్చిన స్టేట్మెంట్ ను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.

# ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ జూన్ 25 నుంచి వెబ్ ఆప్షన్లు




తెలంగాణ రాష్ట్రంలో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి కౌన్సెలింగ్ ప్రక్రియ ఈరోజు నుంచి ప్రారంభం కానుంది. విద్యార్థులు ఈరోజు నుంచి స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. 22వ తేదీ నుంచి పది, ఇంటర్ విద్యార్హత, క్యాస్ట్, ఇన్‌కమ్ ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కావాలి. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా 37 హెల్ప్‌లైన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. కాలేజీలు, కోర్సుల కోసం వెబ్ ఆప్షన్లు : ఈ సారి కొత్తగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని శాతవాహన వర్సిటీ పరిధిలోని హుస్నాబాద్ ఇంజినీరింగ్ కళాశాలలో సైతం సెంటర్‌ను కేటాయించినట్లు ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన వెల్లడించారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తయితేనే కన్వీనర్ కోటాలో కౌన్సెలింగ్ ద్వారా సీటు కోసం పోటీపడేందుకు అవకాశం ఉంటుంది. జూన్ 25వ తేదీ నుంచి విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న కళాశాలలు, కోర్సులను ఎంచుకునేందుకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది.ఇదీ షెడ్యూల్...జూన్ 19 నుంచి 28: ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవాలి.22 నుంచి 29 : సర్టిఫికెట్ వెరిఫికేషన్.జూన్ 25 నుంచి జులై 01: వెబ్ ఆప్షన్ల ఎంపిక ప్రక్రియ.జులై 4వ తేదీలోపు : మాక్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు ఉంటుంది.జులై 5 నుంచి 7 : అవసరమైతే వెబ్ ఆప్షన్లు మార్చుకోవడం, లేదంటే మాక్ కౌన్సెలింగ్ ఆప్షన్లే ఫైనల్ వంటివి చేసుకోవచ్చు.జులై 10లోపు : ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు24వ తేదీ నాటికి స్పష్టత : ఈసారి ఎప్‌సెట్ ఇంజినీరింగ్ పరీక్షలో 1,44,704 మంది కనీస అర్హత మార్కులు సాధించారు. సాధారణంగా ప్రతి ఏటా 90 వేల నుంచి 95 వేల మంది కౌన్సెలింగ్‌కు హాజరవుతుండగా దాదాపు 80 వేల మంది ఇంజినీరింగ్ కళాశాలల్లో సీట్లు పొందుతున్నారు. గత ఏడాది కన్వీనర్ కోటా కింద సుమారు 92 వేల సీట్లు ఉన్నాయి. ప్రస్తుత సంవత్సరానికి సీట్ల పూర్తి వివరాలు ఈ నెల 24వ తేదీ నాటికి తేలనుంది.వార్షికాదాయం రూ.2.50 లక్షల లోపు ఉంటేనే ఫీజు రీయింబర్స్‌మెంట్ : కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.50 లక్షల లోపు ఉంటేనే ప్రభుత్వం ఏ విద్యార్థికైనా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించనుంది. సంబంధిత తహసీల్దారు ఇచ్చిన తాజా ఇన్‌కమ్ సర్టిఫికెట్‌ను సర్టిఫికెట్ వెరిఫికేషన్ సందర్భంగా అధికారులకు సమర్పిస్తేనే ఉపకార వేతనాలను పొందేందుకు విద్యార్థులు అర్హులు అవుతారు. గ్రామీణ, పట్టణ, నగర అన్ని ప్రాంతాలవారికీ ఇదే నిబంధన వర్తింస్తుందని ప్రభుత్వం పేర్కొంది.వారికి మొత్తం ప్రభుత్వమే చెల్లింపు : ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఫీజు ఎంత ఉన్నా ప్రస్తుతం ఆ మొత్తాన్ని ప్రభుత్వమే రీయింబర్స్‌మెంట్ ద్వారా చెల్లిస్తుంది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని జూనియర్ కళాశాలల్లో ఇంటర్ చదివి, ఎప్‌సెట్‌లో ర్యాంకు సాధించిన వారికి కూడా పూర్తి బోధనా రుసుములను సర్కారే చెల్లిస్తుంది. 10 వేలలోపు ర్యాంకు పొందిన వారికి మాత్రమే సామాజికవర్గాలతో సంబంధం లేకుండా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను చెల్లించేందుకు అవకాశం ఉంది.వారం రోజుల్లోనే ఫలితాలు : ఎప్‌సెట్ (జూహ్రాజజు) ఫలితాలను మే 17వ తేదీన అధికారులు విడుదల చేశారు. గతేడాది కంటే ఇంజినీరింగ్‌లో ఈసారి 0.1 శాతం ఉత్తీర్ణత పెరిగింది. ఇంజినీరింగ్ విభాగంలో 1,97,241 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 1,44,704 మంది మంది విద్యార్థులు అర్హత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్‌లో 84,954 మంది విద్యార్థులు పరీక్ష రాస్తే, 73,294 మంది ప్రవేశాలకు అర్హత సాధించారు. ఈసారి ఎప్‌సెట్ పరీక్షలు ముగిసిన వారం రోజుల్లోనే ఫలితాలను ప్రకటించారు.

# మాదక ద్రవ్యాల రవాణాకు సరికొత్త 'స్మార్ట్ డ్రగ్' దందా 'ఈగల్' నివేదికలో నమ్మలేని నిజాలు



టెక్నాలజీ ప్రపంచాన్ని మార్చేస్తే, అదే టెక్నాలజీని వాడుకుంటూ మత్తు వ్యాపారులు వేస్తున్న మైండ్ బ్లోయింగ్ ఎత్తుగడలు చూసి అటు ఇంటెలిజెన్స్ వర్గాలు, ఇటు పోలీసులు సైతం ఆశ్చర్యపోతున్నారు. పేరు, అడ్రస్‌కు పొంతన ఉండదు. కేవలం మీ చేతిలో ఉన్న మొబైల్‌లో ఒకే ఒక్క క్లిక్‌తో ఆర్డర్ ఇస్తే చాలు మత్తు పదార్థాలు నేరుగా మీ ఇంటి తలుపు తడుతున్నాయి. ఏకంగా మనం రోజువారీ వాడే క్యాబ్, డెలివరీ అగ్రిగేటర్ సర్వీసులను వాడుకుంటూ సాగుతున్న ఈ సరికొత్త 'స్మార్ట్ డ్రగ్' దందా ఏంటి? ఈ స్మార్ట్ డ్రగ్ నెట్‌వర్క్ వెనుక ఉన్న ఆ అంతర్జాతీయ కింగ్‌పిన్స్ ఎవరు ఈగల్ అధికారులు నివేదికలో బయటపెట్టిన ఆ నమ్మలేని నిజాలు ఏంటనేది ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.డార్క్‌వెబ్ వేదికగా ఈ దందా : మాదకద్రవ్యాల రవాణా కోసం విక్రేతలు సరికొత్త ఎత్తులు వేస్తున్నారు. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, టెక్నాలజీని ఆయుధంగా చేసుకుంటున్నారు. క్రయవిక్రేతల పేర్లు బయటపడకుండా ఉండేందుకు డార్క్?వెబ్ వేదికగా ఈ దందా నడిపిస్తున్నారు. కొనుగోలుదారులు డార్క్ వెబ్‌లో తప్పుడు పేరు, తప్పుడు చిరునామా ఇస్తూ కేవలం ఫోన్ నంబర్ మాత్రం అసలైంది ఇస్తున్నారు. పార్సిల్ బుక్ అవ్వగానే వచ్చే బుకింగ్ నంబర్ ఆధారంగా అది ఎక్కడికి వచ్చిందో ట్రాక్ చేస్తూ కస్టమర్లే నేరుగా కొరియర్ కార్యాలయానికి వెళ్లి సరుకును తెచ్చుకుంటున్నారు.ఈ-కామర్స్ వెబ్‌సైట్ల ద్వారా విక్రయం : హైదరాబాద్‌లో గంజాయి చాక్లెట్లను ఏకంగా ఈ-కామర్స్ వెబ్‌సైట్ల ద్వారా విక్రయిస్తుండటం కలకలం రేపుతోంది. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే చాలు హోమ్ డెలివరీ సర్వీస్‌లాగా ఇంటికే సరఫరా చేస్తున్నా రు. నెదర్లాండ్స్, బెల్జియం, ఫ్రాన్స్ వంటి దేశాల నుంచి అంతర్జాతీయ కొరియర్ సంస్థల ద్వారా ఈ మత్తు పదార్థాలు నగరానికి వస్తున్నట్లు ఈగల్ అధికారులు గుర్తించారు.ఆఫ్రికా దేశస్తులదే ప్రధాన పాత్ర : కొకైన్, హెరాయిన్ వంటి ఖరీదైన మత్తుమందుల సరఫరాలో ఆఫ్రికా దేశస్తులదే ప్రధాన పాత్ర అని ఈగల్ నివేదిక వెల్లడించింది. ఒకే వ్యక్తి వేర్వేరు దేశాల నకిలీ పాస్‌పోర్టులతో దేశంలోకి వస్తున్నారని తేలింది. ఒకవేళ దొరికిపోతే ఒక దేశం పాస్‌పోర్టును బయటపెట్టి బెయిల్ రాగానే మరో దేశం పాస్‌పోర్టుతో పారిపోతున్నారని అధికారులు నిర్ధారించారు."అఫెండర్ మొదట దొరికాడు అంటే ఫారెన్? రెసిడెన్స్? రిజిస్ట్రర్? ఆఫీస్? ప్రతి రాష్ట్రంలో ఉంటుంది. వారికి వీళ్లను అప్పగించాలి. అప్పుడు వారు డిటెన్షన్?కు ఏర్పాటు చేస్తారు. అయితే ఇలా దొరికిన వారి డేటా అంతా డిజిటల్? కాదు, కాబట్టి వాళ్లు వేరే పాస్?పోర్ట్? తీసుకుని మళ్లీ వస్తారు" – వివేకానందరెడ్డి, విశ్రాంత ఎక్సైజ్ డీసీహవాలా మార్గంలో రూ.కోట్లు : కేటుగాళ్లు మత్తు మందుల విక్రయంతో ఆర్జించిన రూ.కోట్లాది మొత్తాన్ని హవాలా మార్గంలో తమ దేశాలకు చేరవేస్తున్నారు. నైజీరియా నుంచి దుస్తుల కొనుగోళ్ల కోసం వచ్చే వ్యాపారులకు డ్రగ్స్ విక్రేతలు ఇక్కడి డబ్బును ఇవ్వడం, వారు ఆ డబ్బుతో దుస్తులు కొని నైజీరియాకు ఎగుమతి చేయడం, తిరిగి అక్కడ ఆ సరుకు అమ్మిన సొమ్మును డ్రగ్ కింగ్‌పిన్స్ ఖాతాల్లో జమ చేయడం వంటి పక్కా స్కెచ్‌తో హవాలా దందాను నడిపిస్తున్నారు. ఆన్‌లైన్ మాయాజాలంతో యువతను నిర్వీర్యం చేస్తున్న ఈ అంతర్జాతీయ డ్రగ్ మాఫియా నెట్‌వర్క్‌ను కూకటివేళ్లతో పెకిలించేందుకు పోలీస్ యంత్రాంగం సరికొత్త అస్త్రాలను సిద్ధం చేస్తోందని అధికారులు చెబుతున్నారు.

# విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదు.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యం: సీపీ సజ్జనార్




**హైదరాబాద్, జూన్ 19:** మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు క్షమించమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈరోజు(శుక్రవారం) హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'స్కూల్ పిల్లల భద్రత'పై స్కూల్ యాజమాన్యాలు, సంబంధిత శాఖలతో ట్రాఫిక్ పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సిటీ పరిధిలో 3500లకు పైగా స్కూల్స్ ఉన్నాయని, వీటిలో 12 లక్షలకు పైగా విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. సేఫ్ స్కూల్ ఎన్విరాన్మెంట్ క్రియేట్ చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటించడం అన్నది అలవాటుగా మారాలని సూచిం చారు.విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదని.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యమని సీపీ స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టుబడుతున్నారని తెలిపారు. విద్యార్థులు స్కూల్‌కు ఏ విధంగా వస్తున్నారనే దానిపై స్కూల్ యాజమాన్యం వద్ద పూర్తి రూట్‌మ్యాప్ ఉండాలన్నారు. పిల్లలు పాఠశాలకు వస్తున్నారంటే.. ఏం జరిగినా స్కూల్ యాజమాన్యానిదే బాధ్యత అని తేల్చిచెప్పారు.స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్స్‌పై నిఘా ఉంచాలని సీపీ సూచించారు. ట్రాఫిక్ వాలంటీర్లు, మార్షల్స్‌ను విద్యాసంస్థలు నియమించుకోవాలని అన్నారు. పిల్లలు తెలిసీ తెలియక నేరాల్లో ఇన్వాల్వ్ అవుతున్నారని.. పిల్లలపై టీచర్స్, పేరెంట్స్ పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. స్కూల్ పరిసరాల్లో ఖచ్చితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరమని... అలాంటి వాటిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 45 మంది విద్యార్థులు యాక్సిడెంట్లో చనిపోతున్నారని, యాక్సిడెంట్లు మర్డర్ల కంటే ప్రమాద కరమన్నారు. అందుకే స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సీపీ సజ్జనార్ వెల్లడించారు.

# మళ్లీ పెరిగిన ఆర్ఎన్ఆర్ ధాన్యం ధర



**(మహబుబాబాద్):** మహబుబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో ఆర్ఎన్ఆర్ ధాన్యం ధరలు రోజురోజుకు పెరుగుతూ ఉన్నాయి. గురువారం మార్కెట్‌కు 27 మంది రైతులు 643 బస్తాల ధాన్యం తీసుకురాగా, ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఈ-నామ్) విధానంలోని ఈ-వేలంలో క్వింటాకు గరిష్ఠంగా రూ.3,236, కనిష్ఠంగా రూ.1889, సగటున రూ.2721 ధరలు నమోదయ్యాయి. ఈ సీజన్‌లో ఆల్‌టైం రికార్డు గరిష్ఠ ధర నమోదు కావడం విశేషం.మహబూబాబాద్ జిల్లా కేసముద్రం స్టేషన్ కిష్టాపురానికి చెందిన మహిళా రైతు ఆగె మోహనమ్మ ఆరు బస్తాల ధాన్యం తీసుకురాగా, క్వింటాకు రూ.3236 ధర రావడంతో ఆమె హర్షం వ్యక్తం చేస్తోంది. గరిష్ఠ ధర ఒకే రైతుకు దక్కినప్పటికీ ధాన్యం ధర రూ.3వేల మార్కుగరిష్ఠ ధర ఒకే రైతుకు దక్కినప్పటికీ ధాన్యం దాటింది. ఇక సగటు ధర బుధవారం రూ.2,589 ఉండగా తాజాగా రూ.2,721కి పెరగడం గమనార్హం.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. చికోటి ప్రవీణ్ సంచలన విషయాలు వెల్లడి



**హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీజేపీ అధికార ప్రతినిధి చికోటి ప్రవీణ్ విచారణ ముగిసింది. దాదాపు గంటన్నరపాటు ప్రవీణ్‌ను సిట్ అధికారులు విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ సిట్ కార్యాలయంలో ఆయనను అధికారులు విచారించారు. విచారణకు ముందు సిట్ కార్యాలయం ఎదురుగా ఉన్న అమ్మవారి దేవాలయంలో దర్శనం చేసుకున్నారు చికోటి ప్రవీణ్. సిట్ విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. 'ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చాను. మా ఫోన్లు ట్యాప్ చేసి వ్యక్తిగత విషయాలను విన్నారు. ఊహించిన దానికన్నా ఘోరంగా ఫోన్ల ట్యాపింగ్ జరిగినట్లు విచారణలో నాకు అర్థమైంది. నేను 200మంది ఫోన్లు మాత్రమే ట్యాప్ అయ్యాయని అనుకున్నా. కానీ ఆ జాబితా రెండు వేలకు పైగా ఉంది. నాకు దగ్గరిగా ఉన్న వారి ఫోన్లనూ విన్నారు. విచిత్రం ఏమిటంటే, ఎక్కువగా బీఆర్ఎస్ నాయకులకు సంబంధించిన ఫోన్లనే ట్యాప్ అయ్యాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భార్యలు, పనిమనుషులకు సంబంధించిన ఫోన్లను ట్యాప్ చేశారు.రాధా కిషన్ రావు ఎవరో తెలియదని కేసీఆర్ అన్నారు. ఆయన నియామకానికి సంబంధించిన జీవో తెచ్చింది కేసీఆర్ కాదా?. ఇలాంటి నీచమైన రాజకీయాలు ప్రపంచంలో బీఆర్ఎస్ తప్ప ఎవరూ చేయరు. ఇది ముమ్మాటికీ కేసీఆర్, కేటీఆర్ చేయించిన ట్యాపింగే. రాధా కిషన్ రావు ఆస్తులపై విచారణ చేయించాలి. లేదంటే కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖలు రాస్తాం. సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ కేసును పారదర్శకంగా విచారణ చేయించాలి. నాపై ఈడీ దాడులు జరగడానికి ముందే నా ఫోన్ సంభాషణలు విన్నారు. ఈ కేసు నిందితులకు నార్కో అనాలిసిస్ పరీక్ష నిర్వహిస్తే అసలు నిజాలు బయటకు వస్తాయి' అని తెలిపారు.కాగా, బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు తెలంగాణ డీజీపీకి చికోటి ప్రవీణ్ ఫిర్యాదు చేశారు. టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావు ట్యాపింగ్ చేసినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణలో చికోటి ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించిన సిట్ అధికారులు నేడు విచారణకు పిలిచి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

## మలేషియా మోడల్‌పై ఏపీ ఫోకస్.. బుకిత్ తగర్‌లో నారాయణ పర్యటన

**మలేషియా/అమరావతి, జూన్ 19:** మలేషియాలో ఏపీ మంత్రి నారాయణ పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. మలేషియాలో ఘన వ్యర్థాల నిర్వహణ, తక్కువ ధరలో ఇళ్ల నిర్మాణం వంటి ప్రాజెక్టుల్లో అమలు చేస్తున్న అత్యుత్తమ పద్ధతులను మంత్రి అధ్యయనం చేస్తున్నారు. సెలాంగోర్ రాష్ట్రంలోని బుకిత్ తగర్ ఎన్విరో పార్క్‌ను సందర్శించారు. మలేషియాలో అతిపెద్ద శానిటరీ ల్యాండ్ ఫీలింగ్ ప్రాంతంగా బుకిత్ తగర్ పేరొందింది. ఘన వ్యర్థాలను పర్యావరణానికి హాని లేకుండా శాస్త్రీయ పద్ధతిలో పూడ్చిపెట్టే విధానాన్ని మంత్రి అధ్యయనం చేశారు.భూమి, నీరు కలుషితం కాకుండా వ్యర్థాల నిర్వహణ ఏ విధంగా చేస్తున్నారో మంత్రికి అధికారులు వివరించారు.



(శుక్రవారం) సాయంత్రం బెర్జయ గ్రూప్ నిర్మిస్తున్న హౌసింగ్ ప్రాజెక్టులను పరిశీలిం చనున్నారు. బెర్జయ గ్రూప్.. తక్కువ ధరలో అందరికీ అందుబాటులో ఉండేలా ఇళ్లను నిర్మిస్తోంది. అలాగే సాయంత్రం సన్ వే, గముడా ప్రాజెక్టుల ప్రతినిధులతో మంత్రి నారాయణ సమావేశంకానున్నారు.

## జగన్ సర్కార్ హయాంలో కొడాలి నానిపై కేసు

**అనుమతి:**మాజీ మంత్రి కొడాలి నాని పై జగన్ సర్కార్ హయాంలో నమోదైన కేసు మరోసారి తెరపైకి వచ్చింది. 2021లో పంచాయతీ ఎన్నికల సమయంలో నమోదైన కేసులో ప్రాసిక్యూషన్‌కు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. 2021 ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో కొడాలి నాని చంద్ర బాబుతో పాటుగా అప్పటి ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్ కుమార్‌పై వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం నుంచి చంద్రబాబును వెళ్లగొట్టాలని.. నిమ్మగడ్డ రమేష్ కు దురుద్దేశాలు ఆపాదిస్తూ కామెంట్స్ చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి వ్యాఖ్యలు చేసినందుకు కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలని అప్పటి రాష్ట్ర ఎన్నికల సంఘం జాయింట్ కమిషనర్ కృష్ణా జిల్లా ఎస్పీకి నివేదిక



ఇచ్చారు. కొడాలి నానిపై 2021 ఫిబ్రవరి 16న స్థానిక న్యాయస్థానం అనుమతితో గుడివాడ పోలీసులు కేసు నమోదు చేశారు.కొడాలి నాని మంత్రి పదవిలో ఉండటంతో ఈ కేసుపై కోర్టులో విచారణ చేయాలంటే ప్రాసిక్యూషన్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. గత ప్రభుత్వం ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వకపో వడంతో పోలీసులు ఛార్జ్‌షకోర్టులో విచారణ చేయాలంటే ప్రాసిక్యూషన్ ట్ దాఖలు చేసినా ఈ కేసు విచారణను కోర్టు స్వీకరించలేదు. అప్పటి నుంచి ఈ కేసు పెండింగ్‌లో ఉండిపోయింది. తాజాగా కృష్ణా జిల్లా కలెక్టర్ ఈ కేసుకు సంబంధించి ప్రతిపాదనల్ని పంపారు. వీటిని ప్రభుత్వం పరిశీలించి ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని నిర్ధారించి నానిపై కేసుకు సంబంధించి ప్రాసిక్యూషన్‌కు అనుమతిచ్చింది. హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రాసిక్యూషన్‌కు అనుమతి రావడంతో కోర్టులో విచారణ ప్రారంభంకానుంది.

## 'తప్పు చేసినవారిని ఉపేక్షించం' - సాయికృష్ణ కుటుంబసభ్యులకు సీఎం చంద్రబాబు భరోసా

**అనుమతి:**రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన గాదె సాయికృష్ణ అదృశ్యం కేసులో మరో కీలక పరి ణామం చోటు చేసుకుంది. సాయికృష్ణ తల్లి విజ యలక్ష్మి, కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చం ద్రబాబును ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, విజయలక్ష్మికి ధైర్యం చెప్పి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సాయికృష్ణ అదృశ్య ఘటనపై ఉన్నత స్థాయిలో దర్యాప్తు చేయిస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే సీఐని సస్పెండ్ చేయటంతో పాటు దర్యాప్తు వేగవంతం చేశా మని తెలిపారు. తప్పుందని తేలితే ఎం తటివారైనా ఉపేక్షించనని సీఎం స్పష్ట ం చే శారు. సాయికృష్ణ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సీఎం వద్దకు తీసుకొచ్చా రు.సాయికృష్ణ నివాసానికి దర్యాప్తు బృందం : మరోవైపు విజయవాడ కృష్ణలంకలో సాయి కృష్ణ అదృశ్యం మిస్టరీ కేసులో పోలీసులు స్పీడ్ పె ంచారు. సాయికృష్ణను లాకప్‌డెత్ చేశారని ఆరో



పణలు ఎదుర్కొంటున్న సీఐ నాగరాజుపై కేసు నమోదు చేశారు. దర్యాప్తు అధికారిగా రాజమ హేంద్రవరం ఎస్పీ నరసింహకిశోర్‌ను నియ మించారు. ఈ క్రమంలోనే ఏసీపీ దైవ ప్రసాద్ నేతృత్వంలో ఇద్దరు సీఐలు, ఎస్సైలు నేడు సాయికృష్ణ నివాసానికి వెళ్లారు. ఆ సమ యంలో సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి ఆసుపత్రికి వెళ్లడంతో పోలీసులు వేచి చూశారు. తిరిగి వచ్చాక విజయలక్ష్మితోపాటు మరో ఇద్దరు కుటుంబ సభ్యుల స్టేటమెంట్ రికార్డ్ చేసినట్లు ఏసీపీ దైవప్రసాద్ చెప్పారు. అలాగే ముగ్గురు ఫోరెన్సిక్ సభ్యులు కృష్ణలంక ౖరాకు వెళ్లి ఆధారాలు సేకరించారు. కేసు దర్యాప్తు చురుగ్గా సాగుతోందని సాయికృష్ణ కుటుంబ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు.సీఐ నాగరాజుపై కేసు నమోదు : సాయికృష్ణ అదృశ్యం కేసులో మరో పరిణామం చోటు చేసుకుంది. కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో సాయికృష్ణ మాయమైన ఘటనకు సంబంధించి ఇప్పటికే సస్పెన్షన్‌కు గురైన మాజీ సీఐ నాగరాజుపై విజయవాడ కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుడు సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. నిందితుడైన మాజీ సీఐ నాగరాజుపై కృష్ణలంక పోలీసులు పలు తీవ్రమైన 127(4), 127(6), 103(1), 238 బీఎన్?ఎస్ సెక్షన్ల కింద కేసును నమోదు చేశారు.విచారణ ఈనెల 29కి వాయిదా: మరోవైపు ఈ వివాదంపై స్పందించిన హైకోర్టు, సాయికృష్ణను కోర్టు ముందు హాజరుపరచాలని పోలీసులను ఆదేశిం చింది. అయితే గాదే సాయికృష్ణ ఆచూకీ కోసం లభ్యం కాలేదని పోలీసుల తరఫున న్యాయవాది హైకోర్టుకు నివేదించారు. సాయికృష్ణని వెతికేం దుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని చెప్పారు. కోర్టు ముందు హాజరుపరిచేందుకు మరికొంత సమయం ఇవ్వాలని కోరారు. దీంతో విచారణ ఈనెల 29కి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. ఈలోపు ఆచూకీ దొరికితే తమ ముందు హాజరుపరచాలని స్పష్టం చేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు, టీసీడీ శేఖర్‌తో కూడిన ధర్మాసనం ఇటీవలే ఉత్తర్వులిచ్చింది.

## కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం

**శ్రీకాకుళం, జూన్ 19:** కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నా మని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన ఈ రెండేళ్లలో సూపర్ సిక్స్ హామీలు విజయవంతంగా అమలు చేశామన్నారు. మిగిలిన సంక్షేమ కార్య క్రమాలు దశలవారీగా పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. శుక్రవారం శ్రీకాక ుళం నగరంలో ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో 'కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి' కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. శ్రీకాకుళం జిల్లాకు మణి హారమైన మూలపేట పోర్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం ప్రగతిపథంలో ముందుకు



సాగుతుందని అన్నారు. నేరడి బ్యారేజ్ అంతర్రాష్ట్ర వివాద పరిష్కారానికి కేంద్రంతో చర్చించి గెజిట్ నోటిఫికేషన్ సాధించామని వివరించారు.జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయటానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని చెప్పారు. అందువల్ల దేశంలో వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయని తెలిపారు. దీంతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడికి రిలీఫ్

**అమరావతి, జూన్ 19:**వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఉపశమనం లభించింది. గండిపేట భూకబ్జా కేసులో బొల్లా బ్రహ్మనాయుడుకు రంగారెడ్డి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.15 రోజులకు ఒకసారి పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని ఆదేశించింది. రూ.20 వేలు చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. గండిపేటలో రూ.1000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు.. నకిలీ జీవోలు సృష్టించారని బొల్లా బ్రహ్మనాయుడుపై కేసు నమోదైంది. హైదరాబాద్ శివారు ప్రాంతంలోని గండిపేటలో 9 ఎకరాల 28 గుంటల ప్రభుత్వ భూమిని కాజేసేందుకు జరిగిన తెర వెనుక మంత్రాంగంలో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కీలకంగా వ్యవహరించినట్లు సైబరాబాద్ పోలీసులు భావిస్తున్నారు.ఈ క్రమంలోనే బొల్లా బ్రహ్మనాయుడును తెలంగాణ పోలీసులు ఇటీవల అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆయన చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ కేసులో బ్రహ్మనాయుడు పోలీస్ కస్టడీ ముగిసింది.కోర్టు మూడు రోజుల కస్టడీకి అప్పగించటంతో సైబరాబాద్ ఈవోడబ్ల్యూ



పోలీసులు మంగళవారం నుంచి ఆయనను విచారించారు. విచారణ ముగిసిన అనంతరం బ్రహ్మనాయుడికి వైద్య పరీక్షలు చేయించి చంచల్‌గూడ జైలుకు తరలించారు. బెయిల్ లభించటంతో జైలు నుంచి విడుదల కానున్నారు.రంగారెడ్డి జిల్లా గండిపేటలోని 18వ సర్వే నంబరులో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు నకిలీ జీవోల సృష్టి, వీటిని సోషల్ మీడియాలో ప్రచారం చేయటం వెనుక బ్రహ్మనాయుడు పాత్ర ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. ఆయన బ్యాంక్ అకౌంట్ నుంచి రూ.1.25 కోట్లను బదిలీ చేయటం కూడా అనుమానాలకు తావిస్తోంది. మరోవైపు ఈ కేసులో బొల్లా బ్రహ్మనాయుడు సహా మొత్తం 9 మందిపై కేసులు నమోదయ్యాయి.

## ఐపీఎస్ అధికారి విశాల్ గున్ని సస్పెన్షన్ మరోసారి పొడిగించిన ఏపీ సర్కార్

**అమరావతి, జూన్ 19:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. వివాదాస్పద కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారి విశాల్ గున్ని సస్పెన్షన్‌ను మరోసారి పొడిగించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (జూ) జీ.సాయి ప్రసాద్ ఉత్త ర్వులు జారీ చేశారు.సెప్టెంబర్ 4 వరకు సస్పె న్షన్ కొనసాగింపుతాజా ఉత్తర్వుల ప్రకారం.. విశాల్ గున్ని సస్పెన్షన్‌ను 2026 సెప్టెంబర్ 4 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆయనపై నమోదైన క్రిమినల్ కేసు విచారణ పూర్తయ్యే వరకు లేదా సెప్టెంబర్ 4వ తేదీ వరకు (ఏది ముందైతే అది) ఈ సస్పెన్షన్ అమల్లో ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నంబర్ 469/2024 కేసులో విశాల్ గున్నిపై ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది.విశాల్ గున్ని సస్పెన్షన్ కాలపరిమితిపై నిర్ణయం తీసుకునేందుకు 2026 జూన్ 12న ఉన్నత స్థాయి రివ్యూ కమిటీ సమావేశమైంది. ఈ



సమావేశంలో కమిటీ పలు కీలక అంశాలను ప్రస్తావిస్తూ సస్పెన్షన్‌ను పొడిగించాలని సిఫార్సు చేసింది. విశాల్ గున్ని ప్రస్తుతం ఉన్నత పోలీస్ హోదాలో ఉన్నందున, ఒకవేళ ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేస్తే కేసులోని సాక్ష్యాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని కమిటీ అభిప్రాయపడింది. ఆయన విధుల్లోకి వస్తే ప్రస్తుతం జరుగుతున్న క్రిమినల్ కేసు విచారణ సజావుగా సాగకపోవచ్చని, విచారణపై ప్రభావం చూపే అవకాశం ఉందని కమిటీ వ్యాఖ్యానించింది. కమిటీ ఇచ్చిన నివేదిక, ఆల్ ఇండియా సర్వీసెస్ (డిసిప్లిన్ అండ్ అప్పీల్) రూల్స్–1969 నిబంధనలను పరిశీలించిన ప్రభుత్వం, సస్పెన్షన్ కొనసాగింపునకు ఆమోదం ముద్ర వేసింది.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన కొన్ని వివాదాస్పద పరిణామాలు, ముంబై నటి కాదంబరి జెత్వానీ కేసు వంటి వ్యవహారాల్లో ఐపీఎస్ అధికారుల పాత్రపై తీవ్ర విమర్శలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విచారణను వేగవంతం చేస్తూ, తప్పు చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకు ంటోంది. అందులో భాగంగానే విచారణ ఎదుర్కొంటున్న విశాల్ గున్నిపై సస్పెన్షన్ వేటు వేయగా, ఇప్పుడు దానిని మరికొంత కాలం పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

## రూ.27 కోట్లతో అరణ్యారామం శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**గుంటూరు :**ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వన్యప్రాణుల సంరక్షణకు పలు కార్యక్రమాలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం బ్రహ్మానందపురం అటవీ శాఖ ప్రాంతంలో 'అరణ్యారామం' అనే పేరిట నిర్మించనున్న భవనానికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. సుమారు రూ.27 కోట్లతో నిర్మించనున్న ఈ భవనంలో మానవ, వన్యప్రాణి సంఘర్షణ నివారణ కేంద్రం, ఫారెస్ట్ ఫైర్ కమాండ్ కంట్రోల్ సెంటర్, స్టేట్ టైగర్ మానిటరింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. వీటితోపాటు చిత్తూరు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోకి సరిహద్దు రాష్ట్రాల నుంచి వస్తున్న ఏనుగుల రాకపోకలను మానిటరింగ్ చేసే కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. వీటికోసం రెండు హెక్టార్లలో భవనం నిర్మించనున్నా



రుశిక్షణ కేంద్రానికి అడుగులు: భూమి పూజ అనంతరం పవన్ కల్యాణ్ అనంతరం ఎయి మ్స్‌కు వెళ్లే మార్గంలో మొక్కలు నాటారు. అరణ్యారామం డిజైన్లను పరిశీలించారు. అక్కడ కల్పించబోయే సౌకర్యాలు, అందించే శిక్షణ గురించి అటవీ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరా బాద్‌లోని దూలపల్లిలో అటవీ అధికారుల శిక్షణ కేంద్రం ఉండేది. రాష్ట్ర విభజన తర్వాత శిక్షణకు సరైన సౌకర్యాలు లేక ఇబ ్బందులు పడుతున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో అరణ్యారామం పేరుతో శిక్షణ కేంద్రానికి అడుగులు పడ్డాయి.పాల్గొన్న మంత్రులు: అరణ్యారామం భూమిపూజ అనంతరం అటవీ శాఖ సిబ్బందితో కలిసి పవన్ ఫొటోలు దిగారు. అటవీ శాఖ తరఫున మొక్కలు నాటే కార్యక్రమాంలో భాగంగా స్వయంగా ఓ మొక్క నాటి ప్రారంభించారు. మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, అటవీ శాఖ స్పెషల్ సెక్రటరీ కాంతి లాల్, దండి అటవీ దళపతి చలపతిరావు సహా పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వన్యప్రాణులకు, మనుషులకు మధ్య ఎలాంటి యుద్ధ వాతావరణం కనిపించకూడదు. వాటి వల్ల మనుషులకు, మనుషుల వల్ల వాటికి ఎలాంటి ప్రాణాపాయం ఉండకూడదు. ఈ లక్ష్యాలతోనే రూపుదిద్దుకుంది ప్రాజెక్టు (. దీనికి గతంలోనే ఉపముఖ్యమంత్రి పవన్? కల్యాణ్? శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే.

## ప్రకాశం జిల్లాలో విషాదం.. ముగ్గురు కూతుళ్లకు విషమిచ్చి, తండ్రి ఆత్మహత్య



**ప్రకాశం, జూన్ 19:** జిల్లాలోని చీమకుర్తి మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. కన్నబిడ్డలకు రక్షణగా నిలవాల్సిన తండ్రే తన ముగ్గురు కుమార్తెలకు విషమిచ్చి చంపి, ఆపై తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చీమకుర్తి మండలం అగ్రహారం గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం.. అగ్రహారం గ్రామానికి చెందిన సుధాకర్ అనే వ్యక్తికి, అతడి భార్యకు మధ్య కొంతకాలంగా కుటుంబ కలహాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. భార్య తనను వదిలి వెళ్లిపోవడంతో భర్త తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో తన ముగ్గురు కూతుళ్లు.. గోచిత(13), పూజిత(11), లోకిత శ్రీ ( 8) కి బలవంతంగా విషం తినిపించి, తర్వాత తానూ విషం తాగి ప్రాణాలు తీసుకున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# టెలిగ్రామ్ పిటిషన్‌ను కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు కేంద్ర ఆంక్షలు సమర్థింపు




**ఢిల్లీ :** మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. నీట్ రీ-ఎగ్జామ్ నేపథ్యంలో టెలిగ్రామ్ యాప్‌పై కేంద్ర ప్రభుత్వం విధించిన తాత్కాలిక నిషేధాన్ని న్యాయస్థానం సమర్థించింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టెలిగ్రామ్ యాప్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తేజస్ కారియా ఈ మేరకు తీర్పు వెలువరించారు. నిషేధం విధించటం తీవ్రమైన చర్యేమీ కాదని స్పష్టం చేశారు. ఇందులో ఎలాంటి అసమానతలు కన్పించలేదని, కేంద్రం తీసుకున్న చర్య చాలా చిన్నదన్నారు. టెలిగ్రామ్ సేవలను పూర్తిగా నిలిపివేయాలని ఆదేశించే అధికారం కేంద్రానికి ఉందని న్యాయమూర్తి స్పష్టం చేశారు. "ప్రవేశ పరీక్ష విధానంలో సమగ్రతను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు సమర్థనీయమే. ఇవి అత్యంత తక్కువ ఆంక్షలతో కూడుకున్నవే. టెలిగ్రామ్ యాక్సెస్‌ను నిరోధించే అధికారం కేంద్రానికి ఉంది. ఈ నిర్ణయం వెనుక ప్రభుత్వం వివరించిన కారణాలు సహేతుకంగానే ఉన్నందున తాత్కాలిక నిషేధం సమంజసమే అని భావిస్తున్నాం. అన్ని వాదనలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత అత్యవసర పరిస్థితి దృష్ట్యా, అందించిన కారణాలు సరిపోతాయని, ప్రభుత్వం సెక్షన్ 69ఎలోని విధానాన్ని అనుసరించిందని భావిస్తున్నాం." అని ఢిల్లీ హైకోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. కాగా, భారత సమాచార సాంకేతిక (ఐటీ) చట్టం, 2000లోని సెక్షన్ 69ఏ ప్రకారం జాతీయ భద్రత, ప్రజా శాంతిభద్రతలు, సార్వభౌమత్వాన్ని పరిరక్షించేందుకు ఏదైనా ఆన్‌లైన్ సమాచారం, వెబ్‌సైట్లు లేదా అప్లికేషన్‌ల వినియోగాన్ని నిరోధించే అధికారాన్ని కేంద్రానికి కల్పిస్తుంది. జూన్ 22 వరకు ఈ ఆంక్షలు అమల్లోనీట్ యూజీ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం లేపిన నేపథ్యంలో దానిని రద్దు చేసి జూన్ 21న రీటెస్ట్ నిర్వహిస్తున్నారు. అయితే, ఈ పరీక్షకు సంబంధించిన కొన్ని గ్రూపులు టెలిగ్రామ్ వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆరోపిస్తూ ఇటీవల దీనిపై కేంద్రం తాత్కాలిక నిషేధం విధించింది. ప్రశ్నపత్రాల లీకేజీ, తప్పుడు వార్తల వ్యాప్తిని నివారించేందుకు, మోసపూరిత నెట్‌వర్క్‌లను అరికట్టడానికి వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం చెప్పింది. జూన్ 22 వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని తెలిపింది. అయితే, కేంద్రం విధించిన నిషేధాన్ని సవాల్ చేస్తూ టెలిగ్రామ్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తమను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకోవడం వివక్షాపూరితమైన ప్రవర్తన అని, ఆర్టికల్ 14 ఉల్లంఘన జరిగిందని పేర్కొంటూ టెలిగ్రామ్ కోర్టును ఆశ్రయించింది. చట్టవిరుద్ధమైన నీట్ కంటెంట్‌కు సంబంధించిన 900కు పైగా లింకులను తొలగించామని, ఉల్లంఘనలను గుర్తించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ టూల్స్, మాన్యువల్ మోడరేషన్‌ను కూడా ఉపయోగించామని కోర్టుకు చెప్పింది. దీనిపై న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టగా, ఈ యాప్‌పై కేంద్రం తీవ్ర ఆరోపణలు చేసింది. టెలిగ్రామ్ కొత్త డార్క్ వెబ్‌గా మారుతోందని, నేరగాళ్లకు సాధనంగా ఉందని తీవ్రంగా మండిపడింది. సైబర్ నేరగాళ్లు, అతివాదులు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ముఠా సభ్యులు చట్టం నుంచి తప్పించుకునేందుకు దీన్ని ఎక్కువగా వాడుతున్నారని కోర్టుకు చెప్పింది. జూన్ 21న జరగనున్న నీట్ రీ-ఎగ్జామ్ పారదర్శకంగా నిర్వహించేందుకు ఈ చర్య అవసరమని చెప్పింది. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ జూన్ 22 వరకు టెలిగ్రామ్‌పై తాత్కాలిక ఆంక్షలు విధించామని తెలిపింది. అనంతరం దీనిపై ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం ం తీర్పును రిజర్వ్ చేసి తాజాగా టెలిగ్రామ్ పిటిషన్‌ను కొట్టేస్తూ తీర్పు వెలువరించింది.

## మేకెదాటు డ్యామ్‌కు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం



**చెన్నై, జూన్ 19:** కర్ణాటక ప్రభుత్వం కావేరీ నదిపై మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. డ్యామ్ నిర్మాణంతో కావేరి డెల్టా రైతులకు తీవ్రనష్టం కలుగుతుందని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తోంది. గత నెలలో తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణాన్ని అడ్డుకోవాలని వినతి పత్రం సమర్పించారు. కావేరి నిర్వాహక మండలిలో సభ్యులుగా ఉన్న రాష్ట్రాల ఆమోదం లేకుండా మేకెదాటు ప్రాజెక్టును చేపట్టడానికి వీలులేదని, ఈ విషయమై కేంద్ర జలశక్తి శాఖకు, కేంద్ర నీటి వనరులకు శాఖకు ఆదేశాలివ్వాలని మోదీని కోరారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య వివాదానికి దారి తీసిన మేకెదాటు ప్రాజెక్ట్‌పై తమిళనాడు అసెంబ్లీలో కీలక తీర్మానం జరిగింది. మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కర్ణాటక ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్ట్ కావేరి నదీ జలాల వివాదాల ట్రిబ్యునల్ తుది అవార్డుతో పాటు.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పూర్తిగా ఉల్లంఘిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పర్యావరణ, సాంకేతిక అనుమతులు సహా ప్రాజెక్టుకు సంబంధించిన ఎలాంటి అనుమతులూ ఇవ్వొద్దని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి కాంగ్రెస్, వీసీకే, ఇతర పార్టీలు మద్దతు తెలిపాయి.

## చీలిక దిశగా శరద్‌పవార్ ఎన్సీపీ!



**ముంబై:** మహారాష్ట్రలో శివసేన (యూబీటీ) చుట్టూ రాజకీయ దుమారం రేగుతుండగా తాజాగా శరద్ పవార్ ఎన్‌సీపీ-ఎస్పీ సైతం ఆ దిశగానే వెళ్తున్నట్టు ఊహాగానాలు వెలువడుతున్నాయి. శరద్ పవార్ వర్గానికి చెందిన పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు తమతో సంప్రదింపులు సాగిస్తున్నట్టు అజిత్ పవార్ నేషనలిస్ట్ పార్టీ బాంబు పేల్చింది. దీంతో ప్రస్తుతం శివసేన ఎదుర్కొంటున్న పరిస్థితినే ఎన్‌సీపీ ఎస్పీ ఎదుర్కొనే అవకాశం ఉందంటూ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శరద్ పవార్ పార్టీకి చెందిన పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు తమ పార్టీతో సంప్రదింపులు జరుపుతున్నట్టు ఎన్‌సీపీ సీనియర్ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా ధర్మారావు ఆత్రం వెల్లడించారు. దీంతో రాబోయే రోజుల్లో మహారాష్ట్రలో కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. అయితే, ఇలాంటి ప్రయత్నాలు లోక్‌సభలో ఎన్‌సీపీ-ఎస్పీకి 8 మంది ఎంపీలు ఉండగా, రాజ్యసభలో ఒక ఎంపీ ఉన్నారు. పార్లమెంటరీ పార్టీలో చీలిక జరగాలన్నా, అనర్హత వేటు నుంచి తప్పించుకోవాలన్నా పార్టీకి చెందిన మూడింట రెండు వంతుల మంది ఎంపీలు జతకట్టవలసి ఉంటుంది. చట్టబద్ధంగా విడిపోవాలంటే లోక్‌సభలో ఆరుగురు ఎంపీలు ఒకేతాటిపైకి రావాల్సి ఉంటుంది. లోక్‌సభలో ప్రస్తుతం ఎన్సీ ఎస్పీ ఎంపీలుగా సుప్రియా సూలే, అమోల్ కొల్హే, భజ్‌రంగ్ సోనావనే, నీలేశ్ లంకే, సురేష్ మెహత్రే, అమర్ కలే, భాస్కర్ భాగరె, ధైర్యషీల్ మొహితే పాటిల్ ఉన్నారు.

# నీట్ అడ్మిట్ కార్డులపై కీలక ప్రకటన

**న్యూ ఢిల్లీ :** నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్‌కు ఇంకా కేవలం రెండు రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో, పరీక్ష నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) కీలక మార్గదర్శకాలను విడుదల చేసింది. బయోమెట్రిక్ ధ్రువీకరణ, పరీక్షా కేంద్రాల్లో ప్రవేశం, డ్రెస్ కోడ్, నిషేధిత వస్తువులకు సంబంధించిన రెండు ప్రత్యేక నోటిఫికేషన్లను గురువారం రాత్రి విడుదల చేసింది. ముఖ్యంగా బయోమెట్రిక్ వెరిఫికేషన్ విఫలమైతే ఏం చేయాలి, పరీక్షా కేంద్రానికి ఏమేం తీసుకెళ్లవచ్చు, ఎలాంటి దుస్తులు ధరించాలి, మతపరమైన దుస్తుల విషయంలో ఎలాంటి నిబంధనలు పాటించాలనే అంశాలపై వివరణ ఇచ్చింది. మరి పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాల్సిన ఆ మార్గదర్శకాలు ఏమిటో తెలుసుకుందాం. ఎన్‌టీఏ విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం, పరీక్షా కేంద్రాల్లో భద్రతా తనిఖీలలో భాగంగా ప్రతి అభ్యర్థికి బయోమెట్రిక్ వెరిఫికేషన్ నిర్వహించనున్నారు. అయితే పరికరాల్లో సాంకేతిక లోపాలు, డేటా సరిగ్గా లేకపోవడం లేదా ఇంటర్నెట్ కనెక్టివిటీ సమస్యల కారణంగా బయోమెట్రిక్ ధ్రువీకరణ విఫలమైతే విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది.



అలాంటి పరిస్థితుల్లో పరీక్ష రాసేందుకు అనుమతి పొందాలంటే అభ్యర్థులు పరీక్షా కేంద్రంలో అందుబాటులో ఉండే ప్రత్యేక అండర్‌టేకింగ్‌ను సమర్పించాల్సి ఉంటుందని పేర్కొంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ఆదేశాలుఈ నెల 21న జరగనున్న నీట్-యూజీ రీ ఎగ్జామ్? నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనానికి కట్టుబడి ఉండాలని ఆయన అధికారులకు సూచించారు. ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పరీక్ష ప్రక్రియను పర్యవేక్షించేందుకు అధికారులు అన్ని రాష్ట్రాలకు చేరుకుని, అక్కడి ఏర్పాట్లను ఎన్‌టీఏ కమాండ్ సెంటర్‌కు ఎప్పటికప్పుడు నివేదిస్తారని అన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్ష రాసేందుకు వీలుగా అన్నిరకాల వసతులు కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వదంతులు నమ్మొద్దు రాష్ట్ర పోలీసులు, ఇంటెలిజెన్స్ సంస్థల సహకారంతో పరీక్షను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఎన్‌టీఏ డీజీ తెలిపారు. పరీక్ష వాయిదా పడుతుందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను అభ్యర్థులు నమ్మవద్దని ఎన్‌టీఏ ఎక్స్ వేదికగా కోరింది. కేవలం అధికారిక ప్రకటనలనే ప్రామాణికంగా తీసుకోవాలని స్పష్టం చేసింది. హెల్ప్‌లైన్ నంబర్‌ను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపింది. 14416కు ఫోన్ చేసి విద్యార్థులు తగిన సహాయాన్ని పొందవచ్చని ఎన్?టీఏ పేర్కొంది. ఆందోళన కలిగిస్తున్న విద్యార్థుల బలవన్మరణాలుకాగా నీట్ విద్యార్థుల బలవన్మరణాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. డెహ్రాదూన్‌కి చెందిన రియాకుమారి బలవన్మరణం మరవకముందే మరో నీట్ విద్యార్థిని కూడా ఇదే బాటపట్టింది. పట్నాకు చెందిన సుహానియాదవ్ తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఘటనాస్థలంలో సూసైడ్ నోట్ లభించలేదన్నారు. తమ కుమార్తె మే 3న జరిగిన నీట్ పరీక్షను బాగా రాసిందని, మంచి ర్యాంక్ సాధిస్తాననే నమ్మకంతో ఉండేదని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే పేపర్ లీక్ కారణంగా పరీక్ష రద్దుకావడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైందని చెప్పారు. జూన్ 21న జరగనున్న రీ-ఎగ్జామ్ కోసం సిద్ధమవుతున్న ఆమె ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారు.

# పరీక్షల నిర్వహణల్లో లోపాలతో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు పరిహారమివ్వాలి

**న్యూ ఢిల్లీ :** దేశంలో పరీక్షల నిర్వహణలో జరుగుతున్న అవకతవకలు, పేపర్ లీక్‌ల వ్యవహారంపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల పరీక్షల గందరగోళం కారణంగా బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని మోదీకి లేఖ రాశారు. తమ జీవిత కాలపు సొమ్మును ధారపోసి చదివించిన పిల్లలనే కోల్పోయి, ఆ కుటుంబాలు పూర్తిగా నిరుపేదలుగా మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలన్న తమ సంస్థ డిమాండ్‌ను దీప్కే పునరుద్ఘాటించారు. ఒకవేళ ప్రభుత్వం ఈ విషయంలో వెనకడుగు వేస్తే, ప్రస్తుత విద్యా వ్యవస్థలోని లోపాలను అంగీకరిస్తున్నట్లుగానే భావించాల్సి ఉంటుందని చెప్పారు. పరీక్షల




అనిశ్చితి భరించలేక గత కొన్ని వారాల్లోనే దేశంలో 11 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారని, అందులో 5 మరణాలు గడచిన 48 గంటల్లోనే జరిగాయని మోదీకి రాసిన లేఖలో అభిజీత్? పేర్కొన్నారు. అయితే, మంత్రి ధర్మేంద్రను తొలగించడం ప్రభుత్వ బలహీనతను కాకుండా జవాబుదారీతనం పట్ల నిబద్ధతను ప్రదర్శిస్తుందని ఆయన అన్నారు. మరోవైపు, విద్యార్థుల మానసిక ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ విద్యా తీసుకురావాల తెలిపారు. లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకం పూర్తిగా సన్నగిల్లుతుందని దీప్కే పేర్కొన్నారు. జూన్20న జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శనఇదిలా ఉండగా, జూన్ 20న కాక్రోచ్ జనతాపార్టీ రెండోసారి తన నిరసన ప్రదర్శనను చేపట్టనంది. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తన నిరసనలను కొనసాగించనుంది. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చింది. అంతకుముందు, జూన్ 6న చేపట్టిన నిరసన కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్షలు, నియామక పరీక్షల్లో జరిగిన అవకతవకల ఆరోపణలపై ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అయితే, మొదటి నిరసనకు మంచి స్పందన రావడంతో, ప్రస్తుతం ఉద్యమాన్ని దేశంలోని ఇతర నగరాలకు కూడా విస్తరించాలని సీజేపీ యోచిస్తోంది. నిరసన ప్రదర్శనలో దీప్కేపై దాడిఇదిలా ఉండగా, కొద్దిరోజుల క్రితం అభిజీత్ దీప్కేపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారు. జైపుర్‌లో నిరసన కార్యక్రమంలో అతడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తుండగా, కొందరు వ్యక్తులు అతడి వద్దకు దూసుకువచ్చారు. దీప్కే మద్దతుదారులు ఆయనను తమ భుజాలపైకి ఎత్తుకున్న సమయంలో, గుంపులో ఉన్న కొందరు అభిజీత్ చెంపపై కొడుతూ, దాడికి పాల్పడ్డారు. దీంతో అక్కడే ఉన్న సీజేపీ కార్యకర్తలు వెంటనే స్పందించి, ఇలాంటి దాడులకు భయపడేది లేదని, ప్రజా సమస్యలపై శాంతియుత మార్గంలో తమ గళాన్ని వినిపిస్తూనే ఉంటామని ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ ఘటనతో ఆగ్రహానికి గురవ్వద్దని యువతకు సూచించారు.

## దోషులను వదిలేది లేదు రామాలయం విరాళాల చోరీ వివాదంపై యోగి



**లక్నో:** అయోధ్య రామాలయంలో విరాళాల చోరీ వివాదంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాధ తొలిసారి స్పందించారు. దోషులు ఎవరైనప్పటికీ విడిచిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. శుక్రవారంనాడు అయోధ్య పర్యటనలో ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. రామభక్తుల మనోభావాలను దెబ్బతినే ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా సంయమనం పాటించాలని ప్రజలను కోరారు. ఎవరివద్దనైనా డాక్యుమెంటరీ సాక్ష్యాలు ఉంటే ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక విచారణ బృందానికి () సమర్పించాలని కోరారు. ఆయోధ్య టెంపుల్ ట్రస్ట్ చేసిన విజ్ఞప్తితో సిట్ ఏర్పాటు చేశామని, వాస్తవాలను సిట్ వెలుగులోకి తీసుకువస్తుందనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. గౌరవం, సహనం వంటి శ్రీరాముని ఆదర్శాలను భక్తులు అనుసరించాలని, అయోధ్య, రామ జన్మభూమి ఆలయంపై ఎలాంటి దుష్ప్రచారానికి ఒడిగట్టవద్దని విజ్ఞప్తి చేశారు. రామాలయ ఉద్యమాన్ని సమాజ్‌పార్టీ, కాంగ్రెస్ వ్యతిరేకించాయని, గత ప్రభుత్వాలు రామభక్తులు, కరసేవకులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకున్నాయని గుర్తుచేశారు. అయోధ్యపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అవలభిస్తోందని యోగి ఆదిత్యనాథ్ ఆరోపించారు. రామాలయ నిర్మాణాన్ని వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు బూటకపు ఆందోళన చేస్తోందన్నారు. కోర్టులో సైతం రామాలయ ఉద్యమాన్ని ఆ పార్టీ నిస్సిగ్గుగా వ్యతిరేకించిందని చెప్పారు. రాముడే లేడంటూ సుప్రీంకోర్టులో అఫిడవిట్లు సమర్పించిందని అన్నారు. ఇదే పార్టీ ఇప్పుడు రామభక్తులకు అవమానం జరిగిందంటూ అవిశ్రాంతంగా విమర్శలకు దిగుతోందని చెప్పారు.

## కోవిడ్ వైరస్ లీకైన వుహాన్ ల్యాబ్‌కు.. ఫౌసీ నిధులు అందించారు

**న్యూయార్క్:** అమెరికా జాతీయ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్) సంచలన ఆరోపణలు చేశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు బైడెన్‌కు మెడికల్ అడ్వైజర్‌గా ఉన్న డాక్టర్ ఆంథోనీ ఫౌసీ.. చైనాలోని వుహాన్ వైరాలజీ ఇన్‌స్టిట్యూట్‌కు ఫండింగ్ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. కోవిడ్19 వ్యాప్తికి కారణమైన ఆ ల్యాబ్‌పై సమాచారాన్ని దాచి పెట్టే విధంగా ఫౌసీ ప్రవర్తించినట్లు ఆమె తెలిపారు. వుహాన్ ల్యాబ్ గురించి అమెరికా కాంగ్రెస్‌ను కూడా ఫౌసీ తప్పుదోవ పట్టించారని తులసీ గబ్బార్డ్ పేర్కొన్నారు. నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ హోదా నుంచి వైదొలుగుతున్న తులసీ గబ్బార్డ్.. తన ఆఫీసు చివరి రోజున ఈ సంచలన విషయాలను వెల్లడించారు. కరోనా వైరస్ వ్యాప్తికి, చైనాలోని వుహాన్ వైరాలజీ ల్యాబ్‌కు కనెక్షన్ ఉన్నట్లు గతంలో అమెరికా ఆరోపించిన విషయం తెలిసిందే. బయటపెడుతున్నట్లు తులసీ పేర్కొన్నారు. కోవిడ్ వివాదంలో ఫౌసీ పాత్రను బుట్టదాఖలు చేయాలన్న ఉద్దేశంతో ఈ విషయాన్ని వెల్లడిస్తున్నట్లు ఆమె చెప్పారు. తాను రిలీజ్ చేసిన సమాచారంలో గతంలో వెల్లడి కాని అనేక విషయాలు ఉన్నట్లు ఆమె చెప్పారు. వుహాన్‌లోని కరోనా వైరస్ రీసర్చ్ సంస్థకు ఫౌసీ నిధులు అందించినట్లు ఆమె ఆరోపించారు.

# 'సింధు జలాల ఒప్పందానికి కాలం చెల్లింది'

**న్యూ ఢిల్లీ :** ఐక్యరాజ్యసమితి వేదికగా దాయాది పాకిస్థాన్‌పై భారత్ తీవ్రస్థాయిలో విరుచుకపడింది. ఇరు దేశాల మధ్య ఆరు దశాబ్దాల క్రితం కుదిరిన 'సింధు జలాల ఒప్పందం' ప్రస్తుత కాలానికి ఏమాత్రం సరిపోదని, దానికి ఇప్పుడు కాలం చెల్లిపోయిందని పేర్కొంది. తీవ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ లాంటి దేశం స్నేహపూర్వక సంబంధాల ప్రాతిపదికన కుదిరిన ఒప్పందాల ద్వారా ప్రయోజనాలను పొందడానికి అర్హత లేదని తీవ్రస్థాయిలో స్పందించింది. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి వేదికగా భారత్ ఈ విషయాన్ని స్పష్టం చేసింది.




శుక్రవారం జెనీవాలో జరిగిన మానవ హక్కుల మండలి 62వ సమావేశంలో భారతదేశం తన 'రైట్ ఆఫ్ రిప్లై'ను ఉపయోగించుకుంది. ఈ సందర్భంగా భారత శాశ్వత మిషన్ ఫస్ట్ సెక్రటరీ అనుపమ సింగ్ మాట్లాడుతూ, భారత్‌పై పాకిస్థాన్ చేసిన ఆరోపణలను పూర్తిగా తోసిపుచ్చారు. అంతర్జాతీయ వేదికలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలనే ఇస్లామాబాద్ ప్రయత్నాలను ఆమె ఎండగట్టాం-ఏ. సింధు జలాల ఒప్పందంపై భారతదేశ వైఖరి అత్యంత స్పష్టంగా ఉందని అనుపమ సింగ్ స్పష్టం చేశారు. ఒకవైపు ఉగ్రవాదాన్ని ఒక ప్రభుత్వ విధానంగా మార్చుకున్న పాకిస్థాన్, అంతర్జాతీయ సహకార ఫలాలను, డిమాండ్ చేయడం ఆ దేశ అవివేకానికి నిదర్శనమన్నారు. 1960లో కుదిరిన ఈ ఒప్పందం ప్రస్తుత పరిస్థితులకు, ఎంతమాత్రం సరిపోదని చెప్పారు. కాలం మారిందని, అలాగే ఒప్పందం కూడా మారాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆరు దశాబ్దాల నాటి ఈ ఒప్పందాన్ని ఎప్పటికీ చెక్కుచెదరని 'శాశ్వత హక్కు'గా లేదా జవాబుదారీతనం లేని అధికారంగా భావించలేమని తెల్చి చెప్పారు.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# దత్తాత్రేయుని తొలి అవతారం- పిఠాపురంలోని శ్రీపాద శ్రీవల్లభ దత్త క్షేత్ర విశేషాలివే!



ఆంధ్రప్రదేశ్?లోని తూర్పుగోదావరి జిల్లాకు చెందిన పిఠాపురం గ్రామం ఆధ్యాత్మికంగా ప్రసిద్ధి చెందింది. ఇటు పాదగయగా, అటు పురుహూతికా అమ్మవారి శక్తిపీఠంగా విరాజిల్లుతున్న ఈ పవిత్ర క్షేత్రం దత్త క్షేత్రంగా కూడా విరాజిల్లుతోంది. త్రిమూర్తుల స్వరూపమైన దత్తాత్రేయ స్వామి అవతారమైన శ్రీపాద శ్రీవల్లభులు జన్మించిన పుణ్యస్థలం పిఠాపురం. ఈ కథనంలో దత్తాత్రేయ స్వామి అవతార పరంపరలో శ్రీపాద వల్లభస్వామి వెలసిన శ్రీపాద వల్లభ అనఘా దత్త క్షేత్రం గురించిన విశేషాలు తెలుసుకుందాం.

**దత్తాత్రేయుని అవతార విశేషం**

లోకకల్యాణార్థమై భగవంతుని అతీంద్రియ దివ్యశక్తి దుష్టశిక్షణకు, శిష్ట రక్షణకు అవతారాలు స్వీకరిస్తుంది. అలాంటి అవతారాలు ముఖ్యంగా మూడు రకాలని చెప్పవచ్చు. అవి, అంశావతారాలు, పూర్ణావతారాలు, జ్ఞానావతారాలు. ఇందులో అనేవారు జ్ఞానావతారలని శాస్త్రాలు చెబుతున్నాయి.

**దయాస్వరూపుడు దత్తుడు**

దత్తాత్రేయుడు గురు స్వరూపం. మానవునిలో అంతర్లీనంగా ఉన్న అజ్ఞానాన్ని పోగొట్టడమే దత్తాత్రేయుని లక్ష్యం. అజ్ఞానం తొలగిపోతే జ్ఞానాభివృద్ధికి కావలసిన సాధనా మార్గాన్ని సాధకుడు అనుసరించి ముక్తి సోపానాన్ని అధిరోహిస్తాడు. దత్తాత్రేయుడు స్మర్తృగామి! అంటే సాధకుడు మనస్సులో తలచిన వెంటనే వచ్చి ఆదుకుని, ఆపదలను పోగొట్టి సుఖశాంతులను ప్రసాదించే దయాస్వరూపుడు.

**దత్తాత్రేయుని అవతార స్వీకారం**

కలియుగంలో ప్రజలు ధర్మాన్ని విడిచి, ఆచారహీనులై, వ్యసనాలకు బానిసలై ప్రాపంచిక సుఖాలే పరమార్థంగా భావిస్తూ పతనమై పోతున్న దశలో భగీరథుడు పితృరుణం విమోచనం కోసం ఆకాశగంగను భూమి మీదకు తెచ్చినట్లుగా దత్తాత్రేయుడు శ్రీపాద వల్లభుల అవతార రూపంలో మానవాళిని ఉద్ధరించడానికి ఈ భూమి మీద అవతరించారు. శ్రీపాద వల్లభులు వెలసిన పుణ్య ప్రదేశం శ్రీపాద వల్లభ అనఘా దత్తక్షేత్రంగా భాసిల్లుతోంది

**శ్రీపాద వల్లభ అనఘా దత్త క్షేత్రం**

ఆంధ్రదేశంలో గోదావరి జిల్లా పీఠికాపురంలో 1320 -- 1350 మధ్య కాలంలో శ్రీపాద వల్లభులు జన్మించినట్లుగా ఆధారాలున్నాయి. కాలక్రమంలో పీఠికాపురమే పిఠాపురంగా మారింది. పిఠాపురం దత్త క్షేత్రాల్లో ప్రముఖ క్షేత్రం. శ్రీ గురు దత్తాత్రేయుని ప్రథమ అవతారం అయిన “శ్రీ పాద శ్రీ వల్లభ” స్వామి ఈ క్షేత్రంలో జన్మించారని చారిత్రక ఆధారాలున్నాయి. ఈనాటికి ఆయన జన్మించిన గృహం అక్కడ దర్శించుకోవచ్చు. ఆ మహానుభావుడు నివసించిన ఆ పవిత్ర గృహం ప్రస్తుతం “శ్రీ పాద శ్రీ వల్లభ మహా సంస్థానం”గా ఏర్పాటు అయ్యింది. శ్రీ కుక్కుటేశ్వర దేవాలయంలో శ్రీ దత్తాత్రేయుల వారు స్వయంభూ విగ్రహరూపంలో దర్శనం ఇస్తారు.

**సాకార రూపంలో దర్శనమిచ్చే దత్తాత్రేయుని అవతారం**

భారతదేశంలో దత్తాత్రేయుని స్వయంభూ విగ్రహం కేవలం పిఠాపురంలో మాత్రమే కనిపిస్తుంది. మిగతా దత్త క్షేత్రములలో స్వామి వారి పాదుకలు మాత్రమే దర్శనమిస్తాయి. ఈ సందర్భంగా శ్రీపాద వల్లభుల అవతార విశేషం గురించిన చరిత్ర క్లుప్తంగా తెలుసుకుందాం.

**దత్తునిపై బ్రాహ్మణ దంపతుల భక్తిప్రపత్తులు**

పిఠాపురంలో రాజశర్మ, సుమతి అనే బ్రాహ్మణ దంపతులు ఉండేవారు. రాజశర్మ అతిథి అభ్యాగతులకు సేవచేసే స్వభావం కలవాడు. ఆయన ధర్మపత్ని సుమతి కూడా అన్నివిధాల అనుకూలవతి. ఇరువురూ దత్తాత్రేయుని భక్తులే కావడం విశేషం.

**దత్తాత్రేయుని అనుగ్రహం**

ఈ పుణ్యదంపతుల భక్తి ప్రపత్తులకు ప్రసన్నుడైన దత్తాత్రేయుడు ఒక అమావాస్య రోజున అనగా రాజశర్మ పితృకర్మ చేయవలసి వచ్చిన రోజున అవధూత వేషంలో వచ్చి భిక్షను అడిగాడు. బ్రాహ్మణ భోజనం పూర్తి కాకుండా ం భిక్షపెట్టే ఆచారం లేకపోయినా సుమతి ఆ అవధూతకు భిక్షను ఇచ్చుటచే, సంతోషించిన దత్తాత్రేయుడు తన నిజరూపాన్ని ధరించి సుమతిని ఏదైనా వరం కోరుకోమని ఆదేశించాడు.

**పుత్ర భిక్ష కోరిన సుమతి**

దత్తాత్రేయ దర్శనంతో ఆనంద సాగరంలో మునిగిన ఆమె దత్తుని అనేక విధాలుగా స్తోత్రం చేసింది. గతంలో తనకు చాలామంది పుత్రులు కలిగి చనిపోయారని, మిగిలిన ఇద్దరు పుత్రుల్లో ఒకరు గుడ్డివాడు, మరొకరు కుంటివాడని, అందువల్ల తనకు యోగ్యుడైన దత్తుని వంటి కుమారుని అనుగ్రహించమని ప్రార్థించింది. ఆమె ప్రార్థనకు దత్తాత్రేయుడు ప్రసన్నుడై ‘తథాస్తు’ అని అనుగ్రహించాడు. తదనంతర కాలంలో ఆ దంపతులకు సకల శుభ లక్షణాలతో ఒక కుమారుడు జన్మించగా, ఆ బాలునికి శ్రీపాదుడు అని నామకరణం చేసి అల్లారుముద్దుగా పెంచసాగారు.

**శ్రీపాదుల సన్యాసదీక్ష**

శ్రీపాదునికి 16 సంవత్సరాల వయస్సు వచ్చింది. తల్లిదండ్రులు వివాహం చేయాలని సంకల్పించారు. తన తల్లిదండ్రుల అభిప్రాయాన్ని గ్రహించిన శ్రీపాదుడు తనకు సంసారంపై ఆసక్తి లేదని సన్యాసం స్వీకరించడానికి తల్లి అనుమతి కోరాడు. అందుకు దుఃఖిస్తున్న తల్లిందండ్రులను శ్రీపాదుడు ఓదార్చి, తన అమృతమైన చూపులతో తన సోదరులకు గల గుడ్డితనాన్ని, కుంటితనాన్ని పోగొట్టి వారిని సంతోషపెట్టాడు. వారిరువురు కృతజ్ఞతతో శ్రీపాదుని పాదములు తాకగా. ఆశ్చర్యకరంగా వారు సకల వేదశాస్త్రాల్లో పండితులైనారు.

**దేశసంచారం**

శ్రీపాద వల్లభుడు తన తల్లిదండ్రుల అనుమతితో పిఠాపురం నుంచి ఉత్తర ముఖంగా బయలుదేరి కాశీ క్షేత్రాన్ని సందర్శించి, అక్కడ నుంచి బదరికాశ్రమం చేరి నరనారాయణ దర్శనం చేసుకుని భక్తులకు దత్తదీక్షను అనుగ్రహించారు. నెమ్మదిగా పశ్చిమ సముద్ర తీరాన ఉన్న గోకర్ణ క్షేత్రాన్ని సందర్శించి అక్కడ నుంచి కర్ణాటకలోని కురుపురంలో కొంతకాలం భక్తులను అనుగ్రహించారు. తదనంతర కాలంలో శ్రీపాద వల్లభులు తన భక్తురాలికి ఇచ్చిన వరం ప్రకారం మహారాష్ట్రలోని కరంజియా గ్రామంలో నృసింహసరస్వతిగా అవతరించారు.

**నిర్గుణ పాదుకలు ప్రతిష్ఠ**

నృసింహ సరస్వతిగా స్వామి వారు మహారాష్ట్రలో సంచారం చేస్తూ కృష్ణ పంచ గంగా సంగమం నర్సోబావాడి అనే గ్రామంలో నివసించి అనేకమంది భక్తులను రక్షించి దత్త దీక్ష అనుగ్రహించారు. అక్కడ దత్త భక్తులను అనుగ్రహించడం కోసం తన నిర్గుణ పాదుకలు ప్రతిష్ఠ చేశారు. తరువాత సాంగ్లీ జిల్లాలోని ఔదుంబర క్షేత్రంలో కొంతకాలం నివసించారు. అక్కడ కాలం దత్త భక్తులను అనుగ్రహించిన తరువాత సమీపంలో గాణగాపురంలో గురుపాదుకలు ప్రతిష్ఠ చేశారు.

**అవతార సమాప్తి**

గాణగాపురంలో గురుపాదుకలు ప్రతిష్ఠ చేశాక కొంతకాలం దేశ సంచారం చేస్తూ చివరకు

# జ్యేష్ఠ లక్ష్మి ప్రవేశించిన ఇంట్లో లక్ష్మీదేవి ఉండదా పురాణాలు చెప్పే రహస్యం ఇదే!





: జ్యేష్ఠ లక్ష్మి లేదా అలక్ష్మి అనే పిలిచే ఈ దేవత కొలువై ఉన్న చోట దరిద్రం తాండవిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. జ్యేష్ఠ లక్ష్మి నివసించే చోట లక్ష్మీదేవి ఉండదు. అంతేకాదు అలక్ష్మి నివసించే ప్రదేశంలో అరిష్టం జరుగుతుందని శాస్త్రం చెబుతోంది. సాధారణంగా ఎలాగైతే లక్ష్మీదేవి నివాసస్థానాలు ఉన్నాయో, అలాగే అలక్ష్మి స్థానాలు కూడా ఉన్నాయి. అలాంటి అలక్ష్మి స్థానాలు ఎప్పటికప్పుడు తొలగించుకుంటూ ఉండడం వల్ల జ్యేష్ఠ లక్ష్మి వెళ్లిపోయి, లక్ష్మీదేవి తిరిగి వస్తుంది. ఇంతకూ ఎవరీ జ్యేష్ఠ లక్ష్మి? ఆమె నివాస స్థానాలు ఏంటి? జ్యేష్ఠ లక్ష్మిని తొలగించుకోవడం ఎలా? అనే విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**ఎవరి జ్యేష్ఠాదేవి?**

హిందూ పురాణాల ప్రకారం జ్యేష్ఠ లక్ష్మి, లేదా జ్యేష్ఠా దేవి దారిద్రం, దుఃఖం, దురదృష్టానికి అధిదేవత. సంపదకు దేవత అయిన శ్రీ మహాలక్ష్మికి ఈమె అక్క. ఈమెను అలక్ష్మి లేదా మూదేవి అని కూడా పిలుస్తారు. క్షీరసాగర మథనంలో ఈమె లక్ష్మీదేవి కంటే ముందుగా ఉద్భవించిందని పురాణాలు చెబుతున్నాయి.

**జ్యేష్ఠాదేవి స్వరూపం**

జ్యేష్ఠా దేవి వికృతమైన రూపం కలిగి ఉంటుందని, ఏనుగు తొండం, లావుపాటి శరీరం, మందపాటి పెదాలు, బిరుసు జుట్టుతో, గాడిదను వాహనంగా కలిగి ఉంటుందని పురాణాల్లో వర్ణించి ఉంది.

**పురాణ నేపథ్యం**

లక్ష్మీదేవిని వివాహమాడే ముందు విష్ణుమూర్తి ఆమెకంటే పెద్దదైన జ్యేష్ఠాదేవికి వివాహం జరిపించాలని సంకల్పించి, ఉద్దాలకుడు అనే మునికి ఈమెను ఇచ్చి వివాహం జరిపించాడు. ఇక స్థూల వదన, అశుభకారిణి, అరుణ నేత్రి, కఠిన గాత్రి, బిరుసు శిరోజాలను కలిగిన జ్యేష్ఠాదేవిని ఉతన ఆశ్రమానికి తీసుకొచ్చాడు.

**జ్యేష్ఠాదేవి అసహనం**

నిరంతర హోమధూమ సుగంధాలతో, వేద నాదాలతో నిండిన ఆశ్రమాన్ని చూసి జ్యేష్ఠా దేవి దుఃఖిస్తూ “ఓ ఉద్దాలకా! నాకు ఈ చోటు సరిపడదు. వేదాలు ధ్వనించే చోట, అతిథి పూజా సత్కారాలు జరిగే చోట, యజ్ఞయాగాదులు నిర్వహించే స్థలాల్లో నేను నివసించను. అన్యోన్య అనురాగం గల భార్యాభర్తలు ఉన్న చోటగానీ, పితృదేవతలు పూజించే చోటగానీ, ధర్మనిష్ఠుడు, నీతివేత్త, ప్రేమగా మాట్లాడేవాడూ, గురుపూజా దురంధరుడు ఉండే స్థలాల్లో నేను ఉండను’ అని చెప్పింది.

**జ్యేష్ఠాదేవికి ప్రియమైన స్థావరాలు**

జ్యేష్ఠ లక్ష్మి ఇంకా ‘ఎక్కడ అస్తమానం ఆలుమగలు దెబ్బలాడుకుంటూ ఉంటారో, ఏ ఇంట్లో అతిథులు నిరాశతో ఉస్సూరుమంటారో, ఎక్కడయితే వృద్ధులకు, మిత్రులకు, సజ్జనులకు అవమానాలు జరుగుతూంటాయో, ఎక్కడయితే దురాచారాలు, పరద్రవ్య, పర భార్యాపహరణ శీలులైన వారు ఉంటారో అలాంటి చోట మాత్రమే నేనుంటాను. గోహత్య చేసేవాళ్లు, బ్రహ్మ హత్యాది పాతకులు ఎక్కడ ఉంటారో నేనక్కడ ఉండటానికి ఇష్టపడతాను” అని జ్యేష్ఠాదేవి ఉద్దాలకునితో అంటుంది.

**జ్యేష్ఠాదేవిని విడిచి వెళ్లిన మహర్షి**

జ్యేష్ఠాదేవి మాటలకు కించిత్తు నొచ్చుకున్న వేదవిదుడైన ఉద్దాలకుడు “ఓ జ్యేష్ఠా! నువ్వు కోరినట్లుగా నీకు తగిన నివాస స్థానాన్ని అన్వేషించి వస్తాను. అంతవరకూ నువ్వీ రావిచెట్టు మొదట్లోనే కదలకుండా కూర్చో” అని చెప్పి బయల్దేరి వెళ్లాడు. భర్త ఆజ్ఞ ప్రకారం రావి చెట్టు మొదలులో జ్యేష్ఠాదేవి అలాగే ఉండిపోయింది. ఉద్దాలకుడు ఎంతకాలానికి రాకపోవడంతో పతి విరహాన్ని భరించలేక పెద్దపెట్టున దుఃఖించసాగింది.

**విష్ణుమూర్తిని అభ్యర్థించిన లక్ష్మీదేవి**

జ్యేష్ఠాదేవి రోదనలు వైకుంఠంలో ఉన్న లక్ష్మీనారాయణుల చెవుల్లో పడ్డాయి. వెంటనే లక్ష్మి తన అక్కగారిని ఊరడించవలసిందిగా విష్ణువును కోరింది. విష్ణువు జ్యేష్ఠాదేవి ఎదుట ప్రత్యక్షమై, ఆమెని ఊరడిస్తూ “ఓ జ్యేష్ఠాదేవీ! ఈ రావిచెట్టు నా అంశతో కూడి ఉంటుంది. కనుక, నువ్వు దీని మూలంలోనే స్థిర నివాసం ఏర్పరచుకుని ఉండిపో, ప్రతి శుక్రవారం, శనివారం నిన్ను పూజించే గృహస్తుల యందు లక్ష్మీదేవి నివసిస్తూ ఉంటుంది” అని చెప్పాడు.

**జ్యేష్ఠ లక్ష్మి ఇక్కడ ఉండదు!**

ఆ విధంగా ప్రతి శుక్రవారం, శనివారం రావి చెట్టును పూజించి, రావి చెట్టు మొదట్లో ఆవనూనెతో దీపారాధన చేసి, జ్యేష్ఠాదేవికి షోడశోపచార విధులను అర్పించే వారిపట్ల శ్రీదేవి కనక వర్షం కురిపిధర్మాసమానంగా స్వీకరించాలని చెప్పడానికే జ్యేష్ఠాదేవి లక్ష్మి దేవి సోదరిగా జన్మించిందని అంటారు. ఏది ఏమైనా శాస్త్రంలో చెప్పిన విధంగా నియమాలు పాటించి జ్యేష్ఠాదేవికి సగౌరవంగా వీడ్కోలు పలికి లక్ష్మీదేవిని ఆహ్వానిద్దాం.

# జుట్టు ఎక్కువగా రాలిపోతోందా - ఈ ఆయుర్వేద చిట్కాలు మేలు చేస్తాయట!




కేవలం అనారోగ్య సమస్యలకు పరిష్కారాలు మాత్రమే కాదు, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలనే విషయాన్ని కూలంకశంగా పేర్కొంది ఆయుర్వేద శాస్త్రం. కేవలం ఆరోగ్య పరంగా మాత్రమే కాదు జుట్టు సమస్యలకు ఆయుర్వేదంలో చికిత్సలు ఉన్నాయి. ఈ క్రమంలోనే జుట్టు రాలడం తగ్గి, ఒత్తుగా, పొడవుగా పెరగడానికి ఉపయోగపడే కొన్ని ముఖ్యమైన ఆయుర్వేద చిట్కాలు గురించి ఇప్పుడు తెలుసుకుందాం!నూనెతో మసాజ్ : క్రమం తప్పకుండా తలను నూనెతో మసాజ్ చేయడం అనేది ఆయుర్వేదంలో అత్యంత ఉత్తమమైన అలవాటు. దీని వల్ల జుట్టుకే కాకుండా మొత్తం శరీరానికి, మనస్సుకు ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు చేకూరుతాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కొబ్బరి, నువ్వులు లేదా బాదం నూనెతో మసాజ్ చేయడం వల్ల తలలో రక్త ప్రసరణ మెరుగవుతుందని చెబుతున్నారు. ఫలితంగా, కుదుళ్లకు అవసరమైన పోషకాలు అంది, జుట్టు రాలడం తగ్గిపోతుందని పేర్కొంటున్నారు. అలాగే, జుట్టు పొడిబారడం, చిట్లిపోవడం లాంటి సమస్యలు తగ్గుతాయని తెలియజేస్తున్నారు. కొబ్బరి నూనె వెంట్రుకలపై ఒక రక్షణ పొరను ఏర్పరిచి, క్యూటికల్ (వెంట్రుక పైపొర)ను మూసివేయ ండం ద్వారా హెర్బల్ హెయిర్ రిన్స్ : తలస్నానానికి శీకాకాయ్, కుంకుడుకాయలు, ఉసిరికాయ వంటి సహజ పదార్థాలను ఉపయోగించడం వల్ల స్కాల్ప్ ఆరోగ్యంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇవి స్కాల్ప్ జూం స్థాయిని సమతుల్యం చేయడానికి, చుండ్రును నియంత్రించడానికి సహాయపడతాయని అంటున్నారు. అంతేకాదు, కురులను సహజంగా మృదువుగా, ఆరోగ్యంగా ఉంచుతాయట.సమతులాహారం, నీరు : విటమిన్లు, ఖనిజాలు, ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడంతో పాటు తగినంత నీరు తాగడం వల్ల జుట్టుకు లోపలి నుంచి పోషణ అందుతుందని నిపుణులు చెబుతున్నారు. గింజలు, విత్తనాలు, ఆకుకూరలు, పండ్ల వంటి ఆహారాలను తీసుకోవడం వల్ల జుట్టు దృఢంగా ఉంటుందని అంటున్నారు. అలాగే, చిన్నవయసులోనే జుట్టు తెల్లబడకుండా ఉంటుందని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల జుట్టు మందం, స్థితిస్థాపకతకు తోడ్పడుతుందని వివరిస్తున్నారు.డ్రైయర్ వద్దు : హీట్ స్టైలింగ్ పరికరాలు జుట్టును తాత్కాలికంగా అందంగా మార్చినప్పటికీ, తీవ్రచెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, మైన వేడివల్ల జుట్టులోని సహజ తేమ, కెరాటిన్ ప్రొటీన్ దెబ్బతింటుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల జుట్టు పొడిబారడం, చిట్లిపోవడం, విపరీతంగా రాలిపోతుందని హెచ్చరిస్తున్నారు. అందుకే, తలస్నానం చేసిన తర్వాత జుట్టును ఫ్యాన్చెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, ? గాలికే ఆరనివ్వాలని సూచిస్తున్నారు. హెయిర్ డ్రయర్ వాడడం హెయిర్ స్టైల్స్ : జుట్టును బిగుతుగా లాగి వివిధ హెయిర్? స్టైల్స్ వేసుకోవడం వల్ల కుదుళ్లు బలహీనపడతాయ ట. దీంతో జుట్టు ఎక్కువగా రాలిపోయే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. అందుకే, ఇంట్లో ఉన్నప్పుడు లేదా రాత్రి పడుకునే ముందు జుట్టును లూజ్?గా జడ వేసుకోవడం చాలా మంచిదని అంటున్నారు. ఇది జుట్టు చిక్కుబడకుండా, రాలిపోకుండా చేస్తుందని తెలియజేస్తున్నారు.తగినంత నిద్ర, ఒత్తిడి నిర్వహణ : నిద్ర, మానసిక ప్రశాంతత అనేవి కేవలం ఆరోగ్యానికే కాదు, ఒత్తుగా పెరిగే జుట్టుకు కూడా అత్యంత ముఖ్యమంటున్నారు నిపుణులు . మానసిక ఒత్తిడి పెరిగినప్పుడు శరీరంలో కార్టిసాల్ స్థాయిలు పెరుగుతాయట. ఇవి జుట్టు కుదుళ్లను బలహీనపరచడం, జుట్టు రాలడానికి, తెల్లబడటానికి కారణమవుతాయని చెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, లోతైన శ్వాస వంటి పద్ధతులు ఒత్తిడి వల్ల జుట్టు రాలిపోవడాన్ని తగ్గిస్తాయని సూచిస్తున్నారు. అలాగే, సాధారణ ఆరోగ్యాన్ని మెరుగుపరుసా ్తయని సలహా ఇస్తున్నారు.సూర్యరశ్మి నుంచి రక్షణ : సూర్యుడి నుంచి చ్చే అతినీలలోహిత కిరణాలు జుట్టులోచెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, ని కెరాటిన్ ప్రొటీన్?ను దెబ్బతీస్తాయంటున్నారు నిపుణులు. దీంతో జుట్టు పొడిబారడం, రంగు మారిపోవడం, చిట్లిపోతాయని చెబుతున్నారు. ఈ క్రమంలో జుట్టుకు నూనెను రాసుకోవడం, టోపీలు లేదా స్కార్ఫ్?లు ధరించడం వల్ల కురులకు యూవీ కిరణాల నుంచి రక్షణ లభిస్తుందని సూచిస్తున్నారు. తద్వారా జుట్టు రంగు మారకుండా ఉంటుందని ఎచెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా,ˇలహా ఇస్తున్నారు.చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఈ గుడిలో “నాణేలే” ప్రసాదం! - సిరిసంపదలు లభిస్తాయని నమ్మకం



ఏదైనా దేవాలయానికి వెళ్తే అక్కడ కొలువైన దేవతామూర్తిని దర్శించుకుంటాం. ఆ తర్వాత అక్కడ ప్రసాదంగా అందించే లడ్డూ, పులిహోర, పొంగలి వంటి ప్రసాదాలను స్వీకరిస్తాం. అన్ని దేవాలయాల్లోనూ ఇదే పద్ధతి ఉంటుంది. అయితే ఇప్పుడు చెప్పుకోబోయే గుడిలో మాత్రం ప్రసాదంగా నాణేలను ఇస్తుంటారు. పైగా ఆ నాణేలను సాక్షాత్తూ మహాలక్ష్మి స్వరూపంగా భావిస్తారు! ఇంతకీ ఆ గుడి ఎక్కడ ఉంది? విశిష్టతలేంటి? అనే వివరాలు ఇప్పుడు చూద్దాం.నాణేలను ప్రసాదంగా పంచే ఆచారం రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్ జిల్లాలో బానోడా బాలాజీ ఆలయంలో ఉంది. పంచముఖి హనుమాన్?తోపాటు లక్ష్మీరాణి / సిద్ధిధాత్రి దేవి, శ్రీ కృష్ణుడు – జగన్నాథ స్వామి, రామ్ – జానకి మందిరం సహా ఎంతో మంది దేవతామూర్తులు కొలువైన ఈ ఆలయంలో.. భక్తులు కానుకగా సమర్పించిన చిల్లర పైసలనే మళ్లీ ప్రసాదంగా ఇచ్చే సంప్రదాయం ఉంది. ఇలా ఇచ్చిన డబ్బులను భక్తులు తమ ఇంట్లోని బీరువాల్లో లేదా వ్యాపార సంస్థల్లోని గల్లా పెట్టెల్లో భద్రంగా దాచుకుంటారు. ప్రసాదంగా ఇచ్చిన డబ్బులను ఖర్చు చేయకుండా భద్రంగా దాచిపెట్టుకుంటే, ఆ ఇంట్లో లక్ష్మీదేవి కొలువై ఉంటుందని, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, వ్యాపారాల్లో అపారమైన లాభాలు వస్తాయని బలంగా విశ్వసిస్తారు. అందుకే, ఆ నాణేలను లక్ష్మి ప్రసాదంగా భావిస్తూ భద్రంగా దాచుకుంటుంటారు.ఇక్కడ మరో ఆసక్తికరమైన విషయమేమిటంటే.. కోరుకున్న కోరికలు నెరవేరిన తర్వాత భక్తులు మళ్లీ ఈ ఆలయానికి వస్తారట. రావడమే కాకుండా ప్రసాదంగా పొందిన ఆ సొమ్ముకు, మరికొన్ని డబ్బులను అదనంగా జోడించి తిరిగి స్వామివారి హుండీలో సమర్పిస్తారు. ఇది ఒక రకమైన “దైవిక పెట్టుబడి” లాంటిదని స్థానికులు చెబుతున్నారు. ఈ పద్ధతి వల్ల ఆలయానికి వచ్చే ఆదాయం పెరగడమే కాకుండా, పేద ధనిక భేదం లేకుండా అందరికీ అమ్మవారి ఆశీస్సులు అందుతాయని నమ్ముతారు.భక్తికి ప్రతిరూపంగా బనోడా బాలాజీ: ఇక్కడ ఇంకో ఆసక్తికర విషయం ఏంటంటే ఈ ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య ప్రతి సంవత్సరమూ పెరుగుతూనే ఉంది. కేవలం ప్రసాదంగా ఇచ్చే డబ్బు కోసమే కాకుండా, ఆ స్వామిని దర్శించుకుంటే కష్టాలన్నీ తొలగిపోతాయని, మానసిక ప్రశాంతత లభిస్తుందనే నమ్మకంతో వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఇలా ప్రసాదంగా డబ్బును ఇచ్చే సంప్రదాయం దేశంలోని మరే ఇతర ఆలయంలోనూ కనిపించకపోవడంతో.. బానోడా బాలాజీ ఆలయం ఆధ్యాత్మిక రంగంలో ఒక ప్రత్యేక గుర్తింపు పొందిందని అంటున్నారు.ధన ప్రసాదం కేవలం ఆ రోజుల్లో మాత్రమే: అయితే.. ప్రసాదంగా నాణేలు ఇచ్చే పద్ధతి ఏడాదిలో కేవలం రెండు రోజులు మాత్రమే ఉంటుంది. సాధారణ రోజుల్లో ఆలయ ద్వారాలను మూసేసి, శయన ముద్రలో ఉన్న అమ్మవారికి నిత్య పూజలు మాత్రమే చేస్తారు. సంవత్సరంలో కేవలం రెండు ప్రత్యేక రోజుల్లో మాత్రమే ఈ గర్భగుడి తలుపులను భక్తుల దర్శనం కోసం తెరుస్తారు. చైత్ర పూర్ణిమ, కార్తిఉన్న అమ్మవారికి నిత్య పూజలు మాత్రమే క పూర్ణిమ? సమయాల్లో మాత్రమే ఆలయ ప్రధాన పూజారి భక్తులకు పంచమేవా, విభూతితోపాటు హుండీ నుంచి తీసిన కరెన్సీ నోట్లు, నాణేలను ప్రసాదంగా పంపిణీ చేస్తారట. ఇక్కడ ప్రసాదంగా దొరికే ఒక్క రూపాయి అయినా సరే, అది తమ జీవితాలను మారుస్తుందని భక్తులు నమ్ముతారు. ఇక మిగిలిన రోజుల్లో అన్నీ దేవాలయాల మాదిరే ఇతర ఆహార పదార్థాలను ప్రసాదంగా పెడుతుంటారు.

జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..
TGTEL/25/A1132

# 126 బంతుల్లో 306 పరుగులు చేసిన 14 ఏళ్ల చిన్నది..

బీహార్ నుంచి మరో వండర్ కిడ్

భారత క్రికెట్ ప్రపంచంలో ఇప్పుడు బీహార్‌కు చెందిన 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ పేరు మారుమోగిపోతోంది. ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ (==) తరఫున అద్భుత ప్రదర్శన చేసిన ఈ కుర్రాడు.. తన అసాధారణ ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం ఇండియా–ఏ జట్టు తరఫున ఆడుతున్న వైభవ్, అతి త్వరలోనే సీనియర్ భారత జట్టు జెర్సీని ధరించబోతున్నాడు. ఐర్లాండ్, ఇంగ్లాండ్ సిరీస్‌లతో పాటు ఆసియా గేమ్స్ 2026 జట్టులోనూ ఈ యువ బ్యాటర్‌కు చోటు దక్కింది. ఒకవేళ రాబోయే సిరీస్‌లో వైభవ్ అరంగేట్రం చేస్తే.. క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 37 ఏళ్ల నాటి రికార్డు బద్దలవుతుంది. భారతదేశం తరఫున అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన అత్యంత పిన్న వయస్కుడిగా వైభవ్ సూర్యవంశీ సరికొత్త చరిత్ర సృష్టించనున్నాడు.బీహార్ నుంచి మరో నయా సంచలనంవైభవ్ సూర్యవంశీ సృష్టించిన ప్రకంపనలు తగ్గకముందే, బీహార్ క్రికెట్ అసోసియేషన్ (దీజూూ) మహిళల అండర్–19 వన్డే టోర్నమెంట్‌లో మరో అద్భుతం జరిగింది. బీహార్‌లోని ఈస్ట్ చంపారన్ జిల్లాకు చెందిన 14 ఏళ్ల అక్షరా గుప్తా మైదానంలో పరుగుల వరద పారించింది. భాగల్పూర్‌లోని శాండిస్ కాంపౌండ్ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఈ చిన్నారి ఏకంగా అజేయ ట్రిపుల్ సెంచరీ (306లి రన్స్) బాది అందరినీ ముక్కున వేలేసుకునేలా చేసింది. కేవలం 126 బంతుల్లోనే ఆమె ఈ మైలురాయిని అందుకోవడం విశేషం.



సిక్సర్లు, ఫోర్ల వర్షం.. రికార్డులు బద్దలుఅక్షరా గుప్తా ఇన్నింగ్స్ చూస్తే ఎంతటివారైనా సరే వావ్ అనాల్సిందే. కేవలం 19 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న ఈ వండర్ గర్ల్.. 34 బంతుల్లోనే సెంచరీ మార్కును దాటేసింది. ఆమె ఆడిన ఈ సుడిగాలి ఇన్నింగ్స్‌లో మొత్తం 42 ఫోర్లు, 16 సిక్సర్లు ఉన్నాయి. ముంబైకి చెందిన ఇరా గుప్తా పేరిట ఉన్న 346లి పరుగుల ఆల్–టైమ్ రికార్డును బ్రేక్ చేసే అవకాశాన్ని అక్షర తృటిలో కోల్పోయింది. అయినప్పటికీ, మహిళల దేశవాళీ క్రికెట్ చరిత్రలో రెండో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ప్లేయర్‌గా అక్షర రికార్డులకెక్కింది.ఎవ అక్షరా గుప్తా?లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ అయిన అక్షరా గుప్తా, ఫాస్ట్ బౌలింగ్‌ను ఎంతో అద్భుతంగా ఎదుర్కొంటుంది. ఎంతటి బౌలర్ అయినా సరే భయపడకుండా తనదైన శైలిలో షాట్లు కొట్టడం ఆమె ప్రత్యేకత. కేవలం 14 ఏళ్ల వయసులోనే బీహార్ అండర్–19 జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన అక్షర, తన ప్రతిభతో సీనియర్ రాష్ట్ర జట్టులోకి కూడా దూసుకెళ్లింది. అయితే, రన్నింగ్ బిట్వీన్ ద వికెట్స్, ఫిట్‌నెస్ విషయంలో ఆమె ఇంకా మెరుగుపడాలని కొందరు క్రికెట్ ని ఎ ు ణ ు ల ు అభి ప్రా య ు వ డ ు త ు న్న ప్ప టి కీ, భవిష్యత్తులో ఆమె టీమిండియాకు ఆడటం ఖాయమని వారు జోస్యం చెబుతున్నారు.క్రికెటర్ల ఫ్యాక్టరీగా మారుతున్న బీహార్బీహార్ క్రికెట్ అసోసియేషన్ (దీజూూ) అధ్యక్షుడు హర్షవర్ధన్, సెక్రటరీ జియావుల్ అర్ఫిన్ అక్షరా గుప్తా అద్భుత విజయానికి అభినందనలు తెలిపారు. బీహార్ రాష్ట్రం క్రికెట్ రంగంలో సాధిస్తున్న ప్రగతికి ఈ విజయమే నిదర్శనమని వారు కొనియాడారు. ఇటీవలి కాలంలో బీహార్ నుంచి ఎంతోమంది అద్భుతమైన ఆటగాళ్లు వెలుగులోకి వస్తున్నారు. వైభవ్ సూర్యవంశీతో పాటు ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ూ=ు) తరఫున ఆడిన సాకిబ్ హుస్సేన్ కూడా రాణించాడు. వీరితో పాటు ఇషాన్ కిషన్, జీషాన్ అన్సారీ, ఆకాశ్ దీప్, ముఖేష్ కుమార్, అనుకూల్ రాయ్ వంటి ఎందరో స్టార్ క్రికెటర్లను బీహార్ అందించింది. అయితే, సరైన మౌలిక సదుపాయాలు, మెరుగైన శిక్షణా సౌకర్యాల కోసం కొంతమంది ఆటగాళ్లు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని, దీనిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# బెంగాల్ క్రికెట్‌లో ముదురుతున్న వివాదం

క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ (జూాదీ)లో అంతర్గత విభేదాలు ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చాయి. సెప్టెంబర్ లో జరగబోయే బోర్డు వార్షిక సాధారణ సర్వసభ్య సమావేశం కంటే ముందే అసోసియేషన్‌లో తీవ్ర రాజకీయాలు మొదలయ్యాయి. క్యాబ్ మాజీ అధ్యక్షుడు అభిషేక్ దాల్మియా.. ప్రస్తుత బోర్డు అడ్మినిస్ట్రేషన్, సౌరవ్ గంగూలీపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు, సెలెక్షన్ లలో పారదర్శకత లోపించిందంటూ ఆరోపణలు గుప్పించారు. బెంగాల్ క్రికెట్ బోర్డు పూర్తిగా కుప్పకూలిపోయిందని ఆరోపిస్తూ ఆయన రాష్ట్ర క్రీడా విభాగపు యాంటీ కరప్షన్ హెల్ప్‌లైన్‌కు దర్యాప్తు చేయాలని కోరుతూ లేఖ రాయడం సంచలనంగా మారింది.అభిషేక్ దాల్మియా ఆరోపణలను తోసిపుచ్చిన క్యాబ్అభిషేక్ దాల్మియా చేసిన ఈ తీవ్రమైన వ్యాఖ్యలను క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ అఫీషియల్‌గా తోసిపుచ్చింది. రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి డాక్టర్ ఇంద్రనీల్ ఖాన్‌కు బోర్డు మూడు పేజీల సుదీర్ఘమైన వివరణాత్మక లేఖను పంపింది. తమ పరిపాలన ఎంతో పారదర్శకంగా సాగుతోందని, బోర్డులో ఎలాంటి అవినీతి లేదని అందులో పేర్కొంది. ఈ లేఖపై స్వయంగా సౌరవ్ గంగూలీతో పాటు బోర్డు సెక్రటరీ బబ్లూ కోలే, ఇతర కీలక సభ్యులంతా సంతకాలు చేయడం విశేషం. బోర్డు అంతర్గత విషయాలను చర్చించకుండా ఇలా బహిరంగంగా లేఖలు రాయడం వెనుక ఉన్న ఉద్దేశం ఏంటని వారు ప్రశ్నించారు.

గంగూలీపై ఒక్క ఆరోపణ కూడా లేదుసౌరవ్ గంగూలీ క్లీన్ ఇమేజ్‌ను ఈ లేఖలో బోర్డు గట్టిగా సమర్థించింది. గంగూలీ భారత జట్టుకు కెప్టెన్‌గా, క్యాబ్ అధ్యక్షుడిగా, బీసీసీఐ ప్రెసిడెంట్‌గా, ఐసీసీ క్రికెట్ కమిటీ చైర్మన్‌గా ప్రపంచ క్రికెట్‌లో ఎన్నో ఉన్నతమైన పదవులను అలంకరించారని గుర్తు చేసింది. అంతటి సుదీర్ఘమైన క్రీడా, పరిపాలనా ప్రస్థానంలో గంగూలీ ఎప్పుడూ కూడా తన నిజాయితీపై ఒక్క మచ్చ కూడా రానివ్వలేదని లేఖలో స్పష్టం చేశారు. అలాంటి లెజెండరీ క్రికెటర్ పై ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయడం వెనుక కేవలం ప్రచార యావ మాత్రమే ఉందని బోర్డు మండిపడింది.న్యాయవ్యవస్థను పక్కనబెట్టడంపై ఆగ్రహం

సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఏర్పడిన లోధా సంస్కరణల ద్వారా ప్రతి క్రికెట్ బోర్డులో అంబడ్స్‌మన్, ఎథిక్స్ ఆఫీసర్ వ్యవస్థ అందుబాటులో ఉంటుందని క్యాబ్ గుర్తు చేసింది. ప్రస్తుతం బెంగాల్ క్రికెట్ బోర్డుకు సంబంధించిన విషయాలను హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జ్యోతిర్మయ్ భట్టాచార్య పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా ఈ లీగల్ ఫోరమ్ ముందు ఉంచితే పూర్తి పారదర్శకంగా విచారణ జరుగుతుందని.. అభిషేక్ దాల్మియాకు కూడా ఈ విషయాలన్నీ బాగా తెలుసని బోర్డు పేర్కొంది. ఒక రిటైర్డ్ చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని వ్యవస్థను



పక్కనబెట్టి, ఇలా ప్రచారం కోసం పబ్లిక్ గా లేఖలు రాయడం కరెక్ట్ కాదని హితవు పలికింది.గత మూడు దశాబ్దాల రికార్డులను గుర్తు చేసిన బోర్డు అభిషేక్ దాల్మియా 2022 వరకు క్యాబ్ సెక్రటరీగా, ప్రెసిడెంట్‌గా పనిచేశారని, ఆ సమయంలో ఆయనకు లేని అవినీతి ఇప్పుడే ఎలా కనిపిస్తోందని బోర్డు ఎద్దేవా చేసింది. గత మూడు దశాబ్దాలుగా బి.ఎన్.దత్, జగ్‌మోహన్ దాల్మియా, సౌరవ్ గంగూలీ వంటి మహామహులు ఈ బోర్డును ఎంతో దిగ్విజయంగా నడిపించారని.. ఎప్పుడూ ఇలాంటి ఆరోపణలు రాలేదని పేర్కొంది. కేవలం తన హయాంలో మాత్రమే అంతా బాగుందని, మిగతా అందరి కాలంలో తప్పులు జరిగాయని అభిషేక్ దాల్మియా చెప్పడం హాస్యాస్పదమని క్యాబ్ కొట్టిపారేసింది. ఈ లేఖ అసోసియేషన్‌లోని ప్రతి ఒక్కరినీ తీవ్ర ఆశ్చర్యానికి గురిచేసిందని బోర్డు వెల్లడించింది.

# ఖండాలు దాటిన తలా క్రేజ్.

. మెస్సీని ధోనీతో పోలుస్తూ ఫిఫా వేసిన మైండ్ బ్లాక్ పోస్టర్ప్రస్తుతం జరుగుతున్న ఫిఫా వరల్డ్ కప్ 2026 గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో అల్జీరియాపై అర్జెంటీనా 3–0 తేడాతో ఘన విజయం సాధించింది. 38 ఏళ్ల వయసులోనూ లియోనల్ మెస్సీ తన అద్భుతమైన నైపుణ్యాలతో మైదానంలో మ్యాజిక్ చేశాడు. ఈ విజయం తర్వాత ఇంటర్నేషనల్ ఫుట్‌బాల్ మెస్సీకి సంబంధించిన ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. అయితే ఆ పోస్టర్‌పై భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీకి మారుపేరైన తలా అనే పదాన్ని రాయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. దీంతో ఫుట్‌బాల్ లెజెండ్ మెస్సీతో పోల్చదగ్గ భారత క్రికెటర్ ఎవరు అనే ఆసక్తికరమైన విశ్లేషణ మొదలైంది.ధోనీ, కోహ్లీల విభిన్న శైలిభారత క్రికెట్‌లో ఎంఎస్ ధోనీ ప్రశాంతతకు, చాకచక్యానికి మారుపేరు. మెస్సీ లాగే ధోనీ కూడా చాలా తక్కువగా మాట్లాడుతుంటాడు, మైదానంలో తన ప్లాన్ల ద్వారానే సమాధానం చెప్తాడు. ఉన్న వనరులతోనే అద్భుతాలు చేయగల సత్తా ధోనీ సొంతం. మరోవైపు విరాట్ కోహ్లీ శైలి పూర్తిగా భిన్నమైనది. కోహ్లీ మైదానంలో విపరీతమైన




దూకుడు ప్రదర్శిస్తాడు. ఎలాంటి సవాల్‌నైనా ఎదురువెళ్లి ఢీకొంటాడు. కోహ్లీ ప్రపంచ స్థాయి ఆటగాడు అయినప్పటికీ, తన దూకుడు స్వభావం వల్ల తాను మెస్సీకి అంత దగ్గరగా ఉండలేనని బహుశా కోహ్లీ కూడా ఒప్పుకుంటాడు.సరిగ్గా సరిపోయే సచిన్, మెస్సీ జర్నీకానీ లోతుగా పరిశీలిస్తే.. భారత క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ మాత్రమే లియోనల్ మెస్సీకి అత్యంత దగ్గరగా ఉంటాడని క్రీడా విశ్లేషకులు చెప్తున్నారు. వీరిద్దరి ఆటతీరు, వారి క్రీడా ప్రయాణం, వ్యక్తిత్వంలో చాలా అద్భుతమైన పోలికలు ఉన్నాయి. సచిన్ కూడా కెరీర్ ప్రారంభం నుంచి ఎంతో ప్రశాంతంగా ఉంటూ, తన బ్యాట్‌తోనే ప్రత్యర్థులకు సమాధానం చెప్పేవాడు. జట్టులోని మిగతా ఆటగాళ్లంతా సచిన్ చుట్టూ ఉండటాన్ని ఎంతో సురక్షితంగా భావించేవారు, సరిగ్గా మెస్సీ చుట్టూ అర్జెంటీనా ప్లేయర్లు ఉన్నట్లే.

# ఒకే ఒక్క క్లిక్‌తో ఉచితంగా క్రెడిట్ స్కోర్..




బ్యాంకుల నుంచి రుణం పొందేందుకు క్రెడిట్ స్కోర్ అనేది చాలా ముఖ్యం. సిబిల్ స్కోర్ తక్కువగా ఉంటే మీకు ఏ బ్యాంక్ లోన్ మంజూరు చేయదు. అంతేకాకుండా క్రెడిట్ కార్డు కూడా రాదు. మీ ఆర్థిక క్రమశిక్షణను క్రెడిట్ స్కోర్ తెలియచేస్తుంది. మీకు లోన్ కోసం లేదా క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే ముందుగా ఆర్థిక సంస్థలు మీ క్రెడిట్ స్కోర్‌ను పరిశీలిస్తాయి. మినిమం 700 వరకు ఉండాలి. అంతకంటే తక్కువ ఉంటే మీకు మంజూరు కావడం కష్టమే. ఇదే కాకుండా ఎప్పటికప్పుడు మీ సిబిల్ స్కోర్‌ను పరిశీలించుకుంటూ ఉండటం కూడా ముఖ్యమే. దీని వల్ల మీ ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో అంచనా వేయవచ్చు.ఉచితంగా సిబిల్ స్కోర్ పొందటం ఎలా..?

మీరు ఉచితంగా సిబిల్ స్కోర్ చెక్ చేసుకోవచ్చు. ఈ మేరకు క్రెడిట్ బ్యూరో సంస్థలు అవకాశం కల్పిస్తున్నాయి. జస్ట్ పాన్ నెంబర్ ఎంటర్ చేయడం ద్వారా మీ క్రెడిట్ స్కోర్ చూసుకోవచ్చు. మీరు ఇందుకు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. పాన్ నెంబర్ ఎంటర్ చేశాక పుట్టిన తేదీ, మొబైల్ నెంబర్ నమోదు చేయాలి. అనంతరం సబ్‌మిట్ క్లిక్ చేస్తే మీ క్రెడిట్ స్కోర్ రిపోర్ట్ మొత్తం వచ్చేస్తోంది. అందులో మీరు తీసుకున్న లోన్లు, క్రెడిట్ కార్డు వివరాలు, రీపేమెంట్ కెపాసిటీ, ఫైనాన్షియల్ క్రెడిబులిటీ లాంటి వివరాలు అన్నీ ఉంటాయి. సిబిల్, ఆక్వాఫిక్స్, క్రిఫ్ హై మార్క్, ఎక్స్‌పీరియన్ అనే సంస్థల వెబ్ సైట్ల ద్వారా ఉచితంగా చెక్ చేసుకోవచ్చు.సమాచారం ఎలా తెలుస్తుంది..?ఆర్బీఐ నిబంధనల ప్రకారం బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు ఖాతాదారుడికి సంబంధించిన ప్రతీ సమాచారాన్ని వారం రోజులకు ఒకసారి సిబిల్ వంటి బ్యూరో సంస్థలకు పంపాల్సి ఉంటుంది. దీంతో ఆ సమాచారం ఆధారంగా మీ సిబిల్ స్కోర్‌ను బ్యూరోలు అప్డేట్ చేస్తూ ఉంటాయి. ఇక పేటీఎం, గూగుల్ పే, ఫోన్ ఫే లాంటి యూపీఐ యాప్స్ ద్వారా కూడా ఉచితంగా క్రెడిట్ స్కోర్ తెలుసుకోవచ్చు. 700కిపైగా క్రెడిట్ స్కోర్ అనేది తప్పనిసరిగా కలిగి ఉండటం ముఖ్యం. అప్పుడే మీకు సులువుగా లోన్లు మంజూరు అవుతాయి. అంతకంటే తక్కువుంటే ఆలస్యం జరుగుతుంది. తక్కువ స్కోర్ ఉంటే కొన్ని బ్యాంకులు ఎక్కడ వడ్డీ రేట్లతో లోన్ మంజూరు చేస్తారు. దీంతో క్రెడిట్ స్కోర్ మెరుగ్గా ఉండాలంటే ఈఎంఐలు డ్యూ డేట్ కల్లా చెల్లించండి. లోన్ల కోసం ఎక్కువ బ్యాంకుల్లో దరఖాస్తులు పెట్టుకోవద్దు.

# మీకు పీఎఫ్ అకౌంట్ ఉందా ఉచితంగా రూ.7 లక్షల ఇన్సూరెన్స్

ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరికి పీఎఫ్ అనేది ఉంటుంది. ఆపదసమయంలో ఆదుకునే బంగారు నిధిగా దీనిని మనం చెప్పొచ్చు. అయితే పీఎఫ్ ఖాతా ఉన్న ఉద్యోగులందరికీ దానితో పాటు రూ. 7 లక్షల వరకు ఉచిత భీమా సౌకర్యం కూడా లభిస్తుందనే విషయం చాలామందికి తెలియదు. ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేందుకు ఈ సదుపాయం ఎంతో ఉపయోగపడుతుంది. దీని కోసం ఉద్యోగులు అదనంగా ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ అందిస్తున్న ఈ ఉద్యోగుల డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ పథకం నియమాలు, అర్హతల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం.

జుణూ× భీమా పథకం అంటే ఏమిటి?

దేశంలోని వేతన జీవుల కోసం జూఖీూ నిర్వహించే అత్యంత ముఖ్యమైన సామాజిక భద్రతా పథకమే ఈ జూఖీ. సాధారణంగా ఉద్యోగి బేసిక్ శాలరీ నుండి కొంత భాగం పీఎఫ్ ఖాతాకు జమ అవుతుంది. అంతే మొత్తాన్ని సదరు కంపెనీ కూడా జమ చేస్తుంది. అయితే దీనితో పాటే జుణూ× స్కీమ్ కింద ఉద్యోగులందరికీ ఆటోమేటిక్‌గా ఇన్సూరెన్స్ వర్తిస్తుంది. కంపెనీలు ఉద్యోగి జీతంలో 0.5 శాతాన్ని ఈ భీమా నిధికి జమ చేస్తాయి.

ఈ ఉచిత భీమా లాభం ఎవరికి అందుతుంది?

ఆటోమేటిక్ యాక్టివేషన్: పీఎఫ్ ఖాతా ఉన్న ప్రతి ఉద్యోగికి ఈ భీమా సౌకర్యం ఆటోమేటిక్‌గా వర్తిస్తుంది.కుటుంబానికి ఆర్థిక సాయం: ఉద్యోగి సర్వీసులో ఉండగా అకాల మరణం చెందితే.. వారి కుటుంబ సభ్యులు లేదా నామినీ ఈ భీమా సొమ్మును క్లెయిమ్ చేసుకోవచ్చు.




కనీస -- గరిష్ట పరిమితి: జూఖీూ నిబంధనల ప్రకారం.. ఉద్యోగి మరణిస్తే నామినీకి కనీసం రూ.2.5 లక్షల నుండి గరిష్టంగా రూ.7 లక్షల వరకు భీమా మొత్తం లభిస్తుంది.

పథకం కింద వచ్చే భీమా డబ్బును ఉద్యోగి చివరి 12 నెలల సగటు జీతం, పీఎఫ్ ఖాతాలో ఉన్న బ్యాలెన్స్ ఆధారంగా లెక్కిస్తారు.

ఉద్యోగి సగటు నెలవారీ జీతానికి 35 రెట్లు (గరిష్టంగా రూ. 15,000 బేసిక్ శాలరీ పరిమితితో), పీఎఫ్ ఖాతాలోని సగటు బ్యాలెన్స్‌లో 50 శాతాన్ని కలిపి లెక్కిస్తారు.ఈ లెక్కల ప్రకారం నామినీకి గరిష్టంగా రూ. 7 లక్షల వరకు అంద 3.0 సంస్కరణలు: క్లెయిమ్ చేయడం మరింత సులభంఉద్యోగులకు ఊరటనిస్తూ జూఖీూ ఇటీవల జూఖీూ 3.0 సంస్కరణలను తీసుకువచ్చింది.వేగవంతమైన క్లెయిమ్స్: పాత కాలపు కాగితాల ప్రక్రియను తగ్గించి, డిజిటలైజేషన్‌ను పెంచారు.20 రోజుల్లోనే డబ్బు: ఉద్యోగి మరణించినప్పుడు నామినీ దరఖాస్తు చేసుకుంటే, సాధారణంగా 20 రోజుల్లోనే ఈ భీమా క్లెయిమ్‌లను పరిష్కరించి కుటుంబానికి ఆర్థిక సాయం అందేలా చూస్తున్నారు. సులభమైన ఉపసంహరణ: ఉద్యోగులు రిటైర్మెంట్‌కు ముందే తమ పీఎఫ్ సొమ్మును సులభంగా ఆన్‌లైన్ ద్వారా విత్‌డ్రా చేసుకునే సదుపాయాన్ని కూడా మరింత సరళతరం చేశారు. పీఎఫ్ అనేది కేవలం రిటైర్మెంట్ తర్వాత దాచుకునే పొదుపు మొత్తం మాత్రమే కాదు, అత్యవసర కాలంలో ఉద్యోగి కుటుంబానికి కొండంత అండగా నిలిచే ఒక గొప్ప భీమా సాధనం. కాబట్టి మీ పీఎఫ్ ఖాతాకు నామినీ పేరును ఖచ్చితంగా అప్‌డేట్ చేసి ఉంచుకోండి

దీని కోసం ఉద్యోగి ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ భీమా ప్రీమియం మొత్తాన్ని పూర్తిగా కంపెనీ యాజమాన్యమే భరిస్తుంది.ప్రశ్న : పీఎఫ్ ఖాతా ఉన్న ప్రతి ఉద్యోగికీ ఈ రూ.7 లక్షల భీమా ఆటోమేటిక్‌గా వస్తుందా?జవాబు: అవును.. యాక్టివ్ పీఎఫ్ అకౌంట్ ఉన్న ప్రతి ఉద్యోగికీ ఈ భీమా సౌకర్యం ఆటోమేటిక్‌గా వర్తిస్తుంది. ప్రశ్న : ఒకవేళ ఉద్యోగి మరణిస్తే ఈ భీమా డబ్బు ఎవరికి అందుతుంది?

జవాబు: ఉద్యోగి తన పీఎఫ్ ఖాతాలో ఎవరినైతే నామినీ గా పేర్కొన్నారో వారికి ఈ భీమా సొమ్ము అందుతుంది. ఒకవేళ నామినీ వివరాలు నమోదు చేయకపోతే, ఉద్యోగి యొక్క చట్టబద్ధమైన వారసులకు ఈ మొత్తం చెల్లిస్తారు.

# బంగారం, వెండి ధరలకు బ్రేకులు

దేశంలో బంగారం, వెండి ధరలు దిగి వస్తున్నాయి. ఇటీవల పరుగులు పెట్టిన రెండు లోహాల ధరలు.. క్రమంగా దిగి వస్తున్నాయి. తాజాగా జూన్ 4వ తేదీన దేశంలో బంగారం, వెండి ధరలు అతి స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,56,210 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,43,190 వద్ద ట్రేడవుతోంది. విజయవాడలో కూడా ఇదే ధరతో కొనసాగుతోంది.దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,56,360 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,43,340 వద్ద ట్రేడవుతోంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,56,210 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,43,190 వద్ద ట్రేడవుతోంది.

బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,56,210 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,43,190 వద్ద ట్రేడవుతోంది.ఇవి కూడా చదవండిఇక వెండి కొనడం అంత సులభం కాదు.. కేంద్రం కీలక నిర్ణయం..!చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,58,170 ఉండగా, 22



క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,44,990 వద్ద ట్రేడవుతోంది.ఇక వెండి ధర విషయానికొస్తే హైదరాబాద్, విజయవాడ, చెన్నైలో కిలో ధర రూ.2,89,900 వద్ద కొనసాగుతుండగా, ఢిల్లీ, ముంబై, బెంగళూరులలో రూ.2,79,900 వద్ద దిగుమతుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. వెండికి రికార్డు స్థాయిలో పెరుగుతున్న డిమాండ్, దిగుమతులకు ప్రతిస్పందనగా ప్రభుత్వం ఒక కీలకమైన చర్య తీసుకుంది. వెండి దిగుమతులను నియంత్రించడానికి నిబంధనలను కఠినతరం చేశారు. కొత్త నిబంధనల ప్రకారం, వెండి రేణువులు, పొడి, ఇతర రూపాలు, 99.9% స్వచ్ఛత కలిగిన వెండి ఉత్పత్తులను నియంత్రిత వర్గంలో చేర్చారు. దిగుమతిదారులు ఇకపై వెండిని దిగుమతి చేసుకోవడానికి డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ణ+ఖీ) నుండి ముందస్తు అనుమతి పొందవలసి ఉంటుంది.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# టైగర్స్ 3' రివ్యూ వెబ్ సిరీస్ వరసగా మూడోసారి మెప్పించిందా వెబ్ సిరీస్ రివ్యూ



'సేవ్ ద నటీనటులు: ప్రియదర్శి, అభినవ్ గోమఠం,కృష్ణ చైతన్య, సీరత్ కపూర్, వెన్నెల కిషోర్, దేవియాని శర్మ, పావని గంగిరెడ్డి, జోర్దార్ సుజాత తదితరులుసంగీతం: అజయ్ అరసడసినిమాటోగ్రాఫర్: ఎస్.వి. విశ్వేశ్వర్ఎడిటింగ్: శ్రవణ్ కటికనేనిదర్శకుడు: శ్రీరామ్ ఎరగంనిర్మాతలు: శివ మేక, సాహితీ చింతలపూడికథ:గత సీజన్ల మాదిరిగానే ఈ సీజన్ కూడా ఈ ముగ్గురు స్నేహితుల జీవితాల చుట్టూనే తిరుగుతుంది. ప్రముఖ నటి హంసలేఖ (సీరత్ కపూర్)తో జరిగిన ఒక చిన్న గొడవ తర్వాత గంటా రవి (ప్రియదర్శి) కుటుంబం తమ పాత ఇల్లు వదిలిపెట్టి కొత్త అపార్ట్‌మెంట్‌కు మారుతుంది. మరోవైపు రాహుల్ (అభినవ్ గోమఠం) తన కలలను పక్కనపెట్టి, ఏమాత్రం ఇష్టం లేని ఉద్యోగం చేస్తూ విసుగు చెందుతుంటాడు. ఇక విక్రమ్ (కృష్ణ చైతన్య) పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది. విడాకుల వ్యవహారంతో మనోవేదన అనుభవిస్తుంటాడు. ఇలా తమ జీవితాల్లోని కష్టాలతో, భార్యలతో వచ్చే సమస్యలతో పూర్తిగా విసిగిపోయిన ఈ ముగ్గురు ఏకంగా దేవుడినే నిలదీయాలని డిసైడ్ అవుతారు. సాక్షాత్తూ ఆ ఇంద్రుడినే (వెన్నెల కిషోర్) ప్రశ్నిస్తారు. అప్పుడు వీళ్ల జీవితాలను దారిలో పెట్టేందుకు చిత్రగుప్తుడు (గుండు సుదర్శన్) ఒక విచిత్రమైన, జీవితాలను మార్చేసే డీల్ (బంపర్ ఆఫర్) పట్టుకుని భూమి మీదకు వస్తాడు. అసలు ఆ డీల్ ఏంటి? దాని వల్ల ఈ ముగ్గురి భార్యాభర్తల జీవితాలు ఎలాంటి అనూహ్య మలుపులు తిరిగాయి? అన్నదే ఈ మూడో సీజన్ కథ.కథనం:ఈ మూడో సీజన్‌కు శ్రీరామ్ ఎరగం కొత్తగా దర్శకత్వ బాధ్యతలు తీసుకున్నాడు. అయితే మొదటి రెండు సీజన్లను సూపర్ హిట్ చేసిన కామెడీ ఫార్ములాను ఆయన ఏమాత్రం మిస్ అవ్వలేదు. ఈసారి కథకు కొద్దిగా ఫాంటసీ (దేవుళ్లు భూమి మీదకు రావడం) టచ్ ఇవ్వడం వల్ల సిరీస్‌కి మంచి కొత్తదనం వచ్చింది. అది ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయి నవ్వులు పంచుతుంది. ప్రేక్షకులకు వినోదాన్ని ఇవ్వాలనే ఈ సిరీస్ అసలు ఉద్దేశం ఎక్కడా పక్కకు పోలేదు. కామెడీతో పాటు సెంటిమెంట్, ఎమోషనల్ సీన్స్ కూడా చాలా సహజంగా పండాయి. అయితే కథనంలో కొన్ని మైనస్ పాయింట్స్ కూడా ఉన్నాయి. ముఖ్యంగా మధ్యలో వచ్చే ఒకటి రెండు ఎపిసోడ్లు బాగా సాగదీసినట్లు అనిపిస్తాయి. సీన్స్ కాస్త నెమ్మదిగా బోర్ కొట్టేలా సాగుతాయి. స్క్రీన్‌ప్లే ఇంకాస్త క్రిస్పీగా, వేగంగా ఉంటే బాగుండేది. అలాగే ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఇబ్బంది పెట్టేలా ఇందులో బూతు పదాలు మితిమీరి వాడారు. దీనికి తోడు వివాహేతర సంబంధాల గురించి పదే పదే వచ్చే సీన్స్ కుటుంబ ప్రేక్షకులకు రుచించకపోవచ్చు. మొదటి రెండు సీజన్లకు ఫ్యామిలీస్ లో మంచి క్రేజ్ ఉన్నందున ఈ విషయాల్లో కాస్త జాగ్రత్త పడి ఉంటే రిజల్ట్ ఇంకా అద్భుతంగా ఉండేది.నటీనటులు:ప్రియదర్శి, అభినవ్ గోమఠం ఎప్పటిలాగే తమదైన కామెడీ టైమింగ్‌తో ఇరగదీశారు. వాళ్ల ఎక్స్‌ప్రెషన్స్ ఎప్పటిలాగే నవ్విస్తాయి. కానీ ఈ సీజన్‌లో అందరినీ సర్ ప్రైజ్ చేస్తూ ఎక్కువ మార్కులు కొట్టేసింది మాత్రం విక్రమ్ పాత్ర చేసిన కృష్ణ చైతన్య. వ్యక్తిగత సమస్యలతో సతమతమయ్యే పాత్రలో ఆకొత్తదనం వచ్చింది. అది ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయి నవ్వులు పంచుతుంది. ప్రేక్షకులకు వినోదాన్ని ఇవ్వాలనే ఈ సిరీస్ అసలు ఉద్దేశం ఎక్కడా పక్కకు పోలేదు. కామెడీతో యన నటన, హావభావాలు, డైలాగ్ డెలివరీ అద్భుతంగా ఉన్నాయి. ఈ సీజన్ కి బెస్ట్ పెర్ఫార్మర్ అతనే. ఇక భార్యల పాత్రల్లో జోర్దార్ సుజాత, పావని గంగిరెడ్డి ఎప్పటిలాగే తమ పరిధి మేరకు ఆకట్టుకున్నారు. ఈసారి దేవియాని శర్మకు ఒక సరికొత్త రోల్ ఆమె నటన భలేగా నవ్విస్తుంది. పనిమనిషిగా చేసిన రోహిణి సిరీస్‌కు పెద్ద బలంగా నిలిచింది. ముఖ్యంగా క్లైమాక్స్‌లో రోహిణి నటన హైలైట్ అని చెప్పాలి. చిత్రగుప్తుడిగా గుండు సుదర్శన్ బాగా చేశారు. కానీ దేవుడిగా వెన్నెల కిషోర్ లాంటి గొప్ప కమెడియన్‌ను పెట్టుకుని, ఆయన టాలెంట్‌ను దర్శకుడు పూర్తిగా వాడుకోలేదనిపిస్తుంది. ఆయనకు మరిన్ని సీన్స్ ఇస్తే బాగుండేది.టెక్నికల్ టీం:సాంకేతికంగా ఈ సిరీస్ మునుపటి సీజన్ల స్థాయిలోనే చాలా నీట్‌గా ఉంది. అజయ్ అరసాడ అందించిన మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కామెడీ సీన్స్‌ని, ఎమోషన్స్‌ని బాగా ఎలివేట్ చేశాయి. రైటింగ్ డిపార్ట్‌మెంట్ ఎక్కడా నిరాశపరచలేదు. ముఖ్యంగా ప్రధాన పాత్రల మధ్య వచ్చే డైలాగులు చాలా బాగా వర్కౌట్ అయ్యాయి. ఎస్.వి.విశ్వేశ్వర్ కెమెరా పనితనం సిరీస్ మూడ్‌ను పర్ఫెక్ట్‌గా క్యాప్చర్ చేసింది. ప్రొడక్షన్ వాల్యూస్ కూడా చాలా రిచ్‌గా ఉన్నాయి. అయితే ఎడిటర్ శ్రవణ్ కటికనేని ఇంకాస్త దృష్టి పెట్టాల్సింది. మధ్యలో కొన్ని సిరీస్ మరింత స్పీడ్‌గా ఉండేది. కొత్త దర్శకుడు శ్రీరామ్ కొన్ని చిన్న చిన్న ల్యాగ్ సమస్యలను పక్కన పెడితే ఫ్రాంచైజీకి ఉన్న పేరును నిలబెట్టి ప్రేక్షకులకు ఫుల్ మీల్స్ లాంటి ఎంటర్టైన్మెంట్ అందించాడు.పంచ్ లైన్:ఓవరాల్ గా సేవ్ ద టైగర్స్ 3.. కొంచెం ఫాంటసీ, కొంచెం ఫ్రస్ట్రేషన్, బోలెడంత ఫన్..!

# ఆ సినిమా విషయంలో నాదే తప్పు.. నేను వేసిన రాంగ్ స్టెప్ అదే.



ప్రముఖ నిర్మాత దిల్ రాజు, సినీ పరిశ్రమలో తన అనుభవంతో దిల్ రాజు అనే బ్రాండ్‌ను సృష్టించుకున్నారు. గతంలో దిల్ రాజు ఓఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. గేమ్ ఛేంజర్ సినిమా నిర్మాణంలో ఎదురైన పరిణామాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఈ ప్రాజెక్ట్‌లో తన ప్రమేయం, ఎదురైన సవాళ్లు, వ్యక్తిగత వైఫల్యం గురించి దిల్ రాజు ఆసక్తికర కామెంట్స్ చేశారు. గేమ్ ఛేంజర్ సినిమా నిడివి నాలుగున్నర గంటలు ఉండటం, చివరి కట్‌ను తాను ఆఖరి నిమిషం వరకు చూడలేకపోయానని వచ్చిన వార్తలను ఆయన ప్రస్తావించారు. పెద్ద దర్శకులతో, భారీ చిత్రాలతో పనిచేసేటప్పుడు ఇంటర్ఫియరెన్స్ కష్టం అని అన్నారు, తప్పు జరుగుతున్నప్పుడు దాన్ని ఆపాల్సిన బాధ్యత నిర్మాతదేనని దిల్ రాజు స్పష్టం చేశారు. ఈ విషయంలో తాను విఫలమయ్యానని, అది తన మొదటి తప్పు అని ఆ య ్ ు న అంగీకరించారు. "నేను ఆపలేకపోయాను అంటే అది నా వైఫల్యం. నేను అంగీకరించాలి" అని దిల్ రాజు అన్నారు.తన 58-60 సినిమాల కెరీర్‌లో పెద్ద దర్శకులతో పెద్ద ప్రాజెక్ట్‌లు చేయడంలో తనకు అనుభవం లేదని దిల్ రాజు అన్నారు. గేమ్ ఛేంజర్ తన రాంగ్ స్టెప్ అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రాజెక్ట్‌లను చేపట్టేటప్పుడు కాంట్రాక్ట్‌లో తన పాయింట్‌లను స్పష్టంగా పేర్కొంటానని, లేదంటే అలాంటి ప్రాజెక్ట్‌లకు దూరంగా ఉంటానని ఆయన తెలియజేశారు. "ఇది మన స్కూల్ కాదు. స్కూల్ కానప్పుడు దాని గురించి ఎక్కువ ఆలోచించి కూడా ఉపయోగం లేదు" అని తెలిపారు. పాన్ ఇండియా సినిమాల విషయంలో, ముఖ్యంగా ఇతర భాషల దర్శకులతో పనిచేసేటప్పుడు మరింత స్పష్టమైన వ్యూహం అవసరమని దిల్ రాజు అన్నారు.దర్శకుడు, నిర్మాత, హీరోల మధ్య ఒకే వేవ్‌లెంత్ ఉండటం చాలా ముఖ్యమని ఆయన నొక్కి చెప్పారు. వేవ్‌లెంత్ లేనప్పుడు అవుట్‌పుట్ ఆశించిన విధంగా రాదని, అంత కష్టపడిన సినిమాకు ఫలితం రాకపోతే కలిగే నష్టం చాలా ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. ఇప్పుడు సినీ రంగంలో నంబర్స్ మారిపోయాయని, చిన్న పొరపాటు కూడా పెద్ద డ్యామేజ్‌కు దారి తీస్తుందని ఆయన



చాలా మంది హీరోయిన్స్ నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. రీసెంట్ డేస్ లో పాన్ ఇండియా సినిమాలు ఇండస్ట్రీని షేక్ చేస్తున్న క్రమంలో హీరోయిన్ చాలా మంది ఛాలెంజింగ్ రోల్స్ చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. గ్లామర్ పాత్రలు మాత్రమే కాదు అవకాశం వస్తే ఎలాంటి పాత్ర అయినా చేస్తున్నారు. ఇక పై ఫొటోలో ఉన్న హీరోయిన్ ను గుర్తుపట్టారా..? తన అందంతో ప్రేక్షకులను కవ్విస్తుంది ఆ బ్యూటీ..అలాగే నటనతోనూ ఈ అమ్మడు తోపే.. ఇంతకూ ఆమె ఎవరో కనిపెట్టారా.? ఆమె చాలా పాపులర్ అలాగే ఎంతో ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసింది ఈ ముద్దుగుమ్మ. ఆ అందాల భామ కేవలం నటి మాత్రమే కాదు నిర్మాత కూడా.. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించింది ఆమె. ఎవరో గుర్తుపట్టారా.? అందానికి కేరాఫ్ అడ్రస్ ఆమె..తన అందంతో ప్రేక్షకులను కవ్విస్తుంది ఆ బ్యూటీ..అలాగే నటనతోనూ ఈ అమ్మడు తోపే.. ఇంతకూ ఆమె ఎవరో కనిపెట్టారా.? ఆమె చాలా పాపులర్ అలాగే ఎంతో ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసింది ఈ ముద్దుగుమ్మ. ఆ అందాల భామ కేవలం నటి మాత్రమే కాదు నిర్మాత కూడా.. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించింది ఆమె. ఎవరో గుర్తుపట్టారా.? అందానికి కేరాఫ్ అడ్రస్ ఆమె..ఆమె మరెవరో కాదు మలయాళ ముద్దుగుమ్మ మంజు వారియర్. ఈ చిన్నది తన 16వ ఏట 1995లో సాక్ష్యం అనే సినిమాతో తెరంగేట్రం చేసింది. మలయాళ ఇండస్ట్రీలో ఆమె ఎన్నో సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. అలాగే ఎన్నో పురస్కారాలు కూడా అందుకుంది. ఏ పళయుం కదన్ను సినిమాలోని నటనకుగానూ మంజు కేరళ రాష్ట్ర ఉత్తమ సినీ నటి పురస్కారం లభించింది.ఆమె మరెవరో కాదు మలయాళ ముద్దుగుమ్మ మంజు వారియర్. ఈ చిన్నది తన 16వ ఏట 1995లో సాక్ష్యం అనే సినిమాతో తెరంగేట్రం చేసింది. మలయాళ ఇండస్ట్రీలో ఆమె ఎన్నో సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. అలాగే ఎన్నో పురస్కారాలు కూడా అందుకుంది. ఏ పళయుం కదన్ను సినిమాలోని నటనకుగానూ మంజు

# అంత అందమైన బ్యూటీని ఇలా మార్చేశారేంట్రా బాబు

# ఆ హీరోయిన్ చాలా స్పెషల్..



టాలీవుడ్ భల్లాలదేవుడు, వైవిధ్యభరితమైన పాత్రలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు రానా దగ్గుబాటి. ఇటీవల ఆయన ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణం, తోటి నటీనటులు, దర్శకులతో ఉన్న అనుబంధం గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా టాలీవుడ్ స్వీటీ అనుష్క శెట్టిపై ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఈ ఇంటర్వ్యూలో అనుష్క శెట్టి గురించి ప్రస్తావించగా, రానా చాలా ఎమోషనల్ కామెంట్స్ చేశారు. "ఈ భూమిపై పుట్టిన అత్యంత అద్భుతమైన, మంచి మనసున్న వ్యక్తులలో అనుష్క ఒకరు. ఆమె ఒక గొప్ప ఆత్మ (+తీమ్ఫ్ వాశీబశ్రీ)" అంటూ ప్రశంసించారు. ఆమెతో ఉన్న స్నేహబంధం ఎంతో ప్రత్యేకమైనదని, ఆమె ఎక్కడున్నా ఎప్పుడూ సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు రానా తెలిపారు. 'బాహుబలి' వంటి ప్రతిష్టాత్మక చిత్రంలో ఆమెతో కలిసి పనిచేయడం ఒక మధురమైన అనుభూతి అని పేర్కొన్నారుతన సినీ ఎదుగుదలలో దర్శకుల పాత్ర ఎంతో ఉందని రానా ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. శేఖర్ కమ్ముల, క్రిష్, ఎస్.ఎస్. రాజమౌళి వంటి దర్శకులు తనను నటుడిగా ఒక మెట్టు పైకి తీసుకెళ్లారని చెప్పారు. క్రిష్ దర్శకత్వంలో వచ్చిన 'కృష్ణం వందే జగద్గురుమ్' సినిమా వల్లే తనకు 'బాహుబలి' చిత్రంలో అవకాశం లభించిందని, ఆ చిత్రంలో తన నటనను చూసే రాజమౌళి భల్లాలదేవుడి పాత్రకు ఎంపిక చేశారని రానా వివరించారు. రాజమౌళిని ఒక గొప్ప విజనరీ అని, ఆయన నుండి పట్టుదలగా పోరాడటం నేర్చుకున్నానని అన్నారు.మొత్తంగా, ఈ ఇంటర్వ్యూ ద్వారా రానాకు పరిశ్రమలోని తోటి నటీనటులతో, దర్శకులతో ఉన్న ఆత్మీయత, గౌరవం మరోసారి వ్యక్తమయ్యాయి. విభిన్న కథాంశాలతో ప్రేక్షకులను అలరిస్తున్న రానా ముందు ముందు మరిన్ని వైవిధ్యమైన చిత్రాలతో అలరించాలని అభిమానులు కోరుకుంటున్నారు. బాహుబలి తర్వాత నటుడిగా సినిమాలు తగ్గించిన రానా.. ప్రస్తుతం నిర్మాతగా కొనసాగుతున్నారు.



# ఉదయాన్నే అది తినాల్సిందే.. డైట్ సీక్రెట్ చెప్పిన వడ్డే నవీన్.

సుమారు పదేళ్ల తర్వాత మళ్లీ సిల్వర్ స్క్రీన్ పై కనిపించనున్నారు హీరో వడ్డే నవీన్. ఆయన ప్రధాన పాత్రలో తెరకెక్కిన లేటెస్ట్ సినిమా ట్రాన్స్ ఫర్ త్రిమూర్తులు. కొత్త దర్శకుడు కమల్ తేజ నార్ల తెరకెక్కించిన ఈ సినిమాలో నవీన్ సరసన రాశీసింగ్ హీరోయిన్ గా నటించింది. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా జూన్ 19న థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్స్, గ్లింప్స్, ట్రైలర్ మూవీపై పాజిటివ్ వైబ్ ను క్రియేట్ చేశాయి. దీనికి తోడు హీరో నవీన్ కూడా విస్తృతంగా ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్నారీ సీనియర్ హీరో. ఈ క్రమంలోనే తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్‌నకు సంబంధించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. తాజాగా ఓ ఛానెల్‌తో మాట్లాడిన వడ్డే నవీన్ తన డైలీ రోటీన్ లైఫ్, ఆహార అలవాట్ల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఒక షాకింగ్ విషయాన్ని బయట పెట్టారు. అదేంటంటే ఈ హీరో బ్రేక్ ఫాస్ట్ లోనే చికెన్ తీసుకుంటారట.'ప్రతి రోజు ఉదయాన్నే ఒక గంట వాకింగ్, జిమ్ చేస్తాను. ఉదయాన్నే టిఫిన్ కాకుండా డైరెక్ట్‌గా మీల్స్ తీసుకుంటాను. ఉదయమే చికెన్, రైస్ తింటాను. లేదంటే వెజ్ కర్రీ ఏదైనా సరే రైస్‌తో కలిపి తీసుకుంటాను. అయితే ఇక మధ్యాహ్నం లంచ్ చేయను. నైట్ డిన్నర్‌లో కూడా ఉదయం లాగే నాన్‌వెజ్‌తో పాటు వెజ్ కూడా తీసుకుంటాను' అని చెప్పుకొచ్చారు వడ్డే నవీన్. ప్రస్తుతం ఈ సీనియర్ హీరో కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి. ఉదయాన్నే చికెన్ తీసుకోవం, అలాగే లంచ్ ం అన్నది కాస్త వింతగానే అనిపిస్తోంది.

PUBLISHED AND OWNED BY DUSARI KASTURI, PRINTER B SANDHYA RANI PRINTED AT M/S.KAKATIYA PRINTERS 2-24-96/9, NEAR SRI KRISHNA PHARMA, LAXMINARAYANA NAGAR, IDA UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500039, PUBLISHED AT H.NO. 9-875/104/3A, BAPUJI COLONY, NEAR VIJAYA HOSPITAL NAGARAM , MEDCHAL MALKAJ-GIRI, TELANGANA - 500083.,EDITOR : DUSARI RAVINDER GOUD, PRGI REGISTRATION NUMBER TGTEL/25/A1132, CELL :8522055889 MAIL ID:dusari kasturi9@gmail.com